www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, 30.04.2023
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 198

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## నేడు టెన్త్ ఫలితాలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో పదో తరగతి ఫలితాల విడుదలకు సర్వం సిద్ధమైంది. అధికారులు ముహూర్తం ఫిక్స్ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం గోదావరి ఆడిటోరియంలో విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం ఈ ఫలితాలను ప్రకటించనున్నారు. విద్యార్థులు వెబ్ సైట్ నుంచి తమ ఫలితాలను చూడవచ్చని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. http://results.bse.telangana.gov.in లేదా http://results.bsetelangana.org వెబ్ సైట్ల ద్వారా తెలుసుకోవచ్చని వెల్లడించారు. ఈ వెబ్ సైట్ లో విద్యార్థులు తమ హాట్ టికెట్ నంబర్ ఎంటర్ చేసి మార్కులను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా పదో తరగతి పరీక్షలు ఈ ఏడాది మార్చి 18 నుంచి ఈనెల 2 వరకు కొనసాగాయి. కాగా తెలంగాణ వ్యాప్తంగా 5 లక్షలకు పైగా విద్యార్థులు పరీక్ష రాశారు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా మొత్తం 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# బీఆర్ఎస్‌కు బలమివ్వండి

- కాంగ్రెస్ మెడలు వంచుదాం
- రైతులను మేం ఆదుకున్నాం
- అందుకే రైతు బంధు ఇచ్చినం
- హస్తం పార్టీ కొర్రీలు పెడుతోంది
- సర్కారు ను నిలదీయాలంటే మాకు బలముండాలె
- అందుకే బీఆర్ఎస్ కు ఓటేయండి
- ఖమ్మం రోడ్ షోలో గులాబీ బాస్ కేసీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** కాంగ్రెస్ మెడలు వంచాలంటే బీఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో బలం ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. రోడ్‌షోలో భాగంగా ఖమ్మం కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలు ఇచ్చింది. నాకు గుర్తులేకపోతే మీరు గుర్తు చేస్తున్నరు. రైతుబంధు రావాలి. ఎందుకు? మాకు బుర్రలేకపెట్టినమా? ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ సబ్సిడీ, మద్దతు లేకుండా వ్యవసాయం జరిగే పరిస్థితి లేదు. అశోక్ గులాటీ ఆగ్రో ఎకానమిస్ట్‌తో అనేక మాసాలపాటు చర్చించి ఓ నిర్ణయం తీసుకొని రైతులను నిలబెట్టాలని నాలుగైదు కార్యక్రమాలు చేశాం. రైతుబంధు ఇచ్చాం. కరెంటు ఇచ్చాం. నీటి తీరువా లేకుండా చేశాం, పాత బకాయిలు రద్దు చేశాం. ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నాం' అన్నారు.

### వీళ్లు ఏం మాట్లాడుతున్నరు..?

'వీళ్లు వచ్చి ఏం మాట్లాడుతరు? మేం ఐదెకరాలు ఉంటెనే ఇస్తం.. ఐదెకరాలకు ఇంచి ఇవ్వం. ఆరెకరాలున్నోడో కోటీశ్వరుడా? 2025 ఎకరాల తర్వాత ఇయ్యాంటె అర్థముంటది? పదెకరాలకు కూడా ఎగపెడుతమంటే ఇదెక్కడి న్యాయం. వీళ్ల మెడలు వంచి పాత పద్ధతిలో జరిగేటట్టు చేయాలి ? ఆ పని జరగాలి. జరగాలంటే బీఆర్ఎస్ బలం ఇవ్వాలి. ఇంకో మాట. అజయ్ నాయకత్వంలో ఖమ్మంలో లకారం చెరువు, మంచినీటి వ్యవస్థ ఎంత బ్రహ్మాండంగా జరిగినయ్. ఎంత అద్భుతమైన ఫలితాలు వచ్చినయ్. ఇవాళ ఖమ్మం పట్టణంలో ఎన్నిరోజులకోసారి నీళ్లు వస్తున్నయ్. మూడురోజులకోసారి వస్తున్నయ్. ఈ గతి మనకు ఎందుకు వచ్చింది. మళ్లీ వాటర్ ట్యాంకర్లు కొనుక్కునే దుర్గతి ఇంత తొందరలోనే వచ్చింది? నీళ్లు లేకనా.. చేతగాకనా.. చేవలేకనా.. కాంగ్రెస్ అసమర్థతనా? పిచ్చి ఆవేశంలో కాకుండా వాస్తవంగా కూర్చొని ఆలోచిస్తే.. మూడునాలుగు నెలల్లోనే ఇవన్నీ మాయమవుతయా? తొమ్మిదేళ్లు కేసీఆర్ హయాంలో కరెంటు నడిచిందే.. ఇవాళ ఎందుకు మాయమైంది?' అంటూ నిలదీశారు.

### పక్కపక్క జిల్లాల్లోనే ఇద్దరు మంత్రులున్నారు కదా..?

'ఇదే జిల్లాలో వ్యవసాయ మంత్రి పక్కన నల్లగొండ జిల్లాలో నీటిశాఖ మంత్రి.. ఇద్దరు మంత్రులుండగ కూడా కాలువలో నీళ్లెందుకు రాలేదు. పాలేరు దగ్గర మేమే బద్దలు కొడుతం తూములని రైతులు ఎందుకు పోయి దండయాత్ర చేశారు ? అలాంటి పరిస్థితులు ఎందుకు వచ్చినయ్. ఇవన్నీ చర్చించాలి. ఈ దేశం మీది.. రాష్ట్రం మీది.. భవిష్యత్ మీది. యువత ఓ ఒరవడిలో కొట్టుకుపోవద్దు. ఖమ్మం చైతన్యవంతమైన జిల్లా. అందరూ ఆలోచన చేసి నామా నాగేశ్వర్‌రావును గెలిపించాలని.. బీఆర్ఎస్‌కు బలం ఇవ్వాలి. ఈ ప్రభుత్వం మెడలు వంచి మీ కోరికలు నెరవేర్చాలంటే బీఆర్ఎస్‌కు శక్తి కావాలి. ఆ శక్తి మీరే ఇవ్వాలి. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏదో జరిగింది.. అయిపోయింది. మళ్లీ విజృంబిద్దాం.. పోరాటం చేద్దాం.. అన్నీ కాపాడుకుందాం' అన్నారు.

### నామా పెద్దస్థాయికి పోయే అవకాశం ఉన్నది..

'గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఖమ్మానికి మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో ఖమ్మం అటు కొత్తగూడానికి రెండు మెడికల్ కాలేజీ తెచ్చుకున్నాం. కేంద్రం జిల్లాకో నవోదయ ఇవ్వాలి. కొత్తగా ఏర్పడిన కొత్తగూడానికి రావాలి. వచ్చిందా నవోదయ పాఠశాల ? ఎందుకు రాలేదు. బీజేపీ ఎంపీలు ఏం చేశారు. కేంద్రమంత్రి ఏం చేశాడు. బీజేపీకి ఓటు వేస్తే గోదావరిలో వేసినట్లు.. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఏం జరిగిందో మీరు చూస్తున్నరు. ఆవేశం కాకుండా ఆలోచించి బీఆర్ఎస్‌కు శక్తి ఇచ్చి ఈ రాష్ట్రాన్ని ముందుకుపోయే పద్ధతుల్లో నిర్మాణం చేసే బీఆర్ఎస్‌కు బలం ఇవ్వాలి. నామా నాగేశ్వర్‌రావు నిజాయితీ పరుడు. ఉన్న శక్తి మేరకు ప్రజలకు పని చేసేవాడు. పెద్దస్థాయికిపోయే అవకాశం ఆయనకే ఉంది. నామా నాగేశ్వర్‌రావు ఓటేసి గెలిపించాలి' అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# తెలంగాణ లూటీ

- రామమందిరం కలను సాకారం చేశాం
- 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా



**విశాలభారతి,స్టేట్ బ్యూరో;** దేశాభివృద్ధి కోసం ఆలోచించే ఏకైక పార్టీ.. బీజేపీయేనని ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. మోదీ నేతృత్వంలో బలమైన ప్రభుత్వాన్ని తిరిగి మళ్లీ ఏర్పాటు చేస్తామని, ఎంపీ అభ్యర్థులు సీతారాం నాయక్, వినోద్‌రావు గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కొత్తగూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

"అయోధ్యలో వందల ఏళ్ల రామమందిరం కలను మోదీ సాకారం చేశారు. మా ప్రభుత్వం ఎంతో ధైర్యంగా ఆర్టికల్ 370ని రద్దు చేసింది. ఎస్టీల అభివృద్ధి కోసం ఎంతో చేసింది. ఇప్పటికే గిరిజనుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. మా పాలనలో 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ ఇస్తున్నాం. మరో ఐదేళ్లు కొనసాగిస్తాం. 4 కోట్ల మందికి ఇళ్లు కట్టించి ఇచ్చాం. మరో 3 కోట్ల ఇళ్లు కట్టిస్తాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 70 ఏళ్లు పైబడిన వారికీ చికిత్స లభిస్తుంది. భవిష్యత్తులో పైపులైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరా చేస్తాం.

మిగతా 2లో

# రేవంత్‌కు సమన్లు

- నోటీసులు ఇచ్చిన ఢిల్లీ పోలీసులు
- అమిత్ షా డీప్ ఫేక్ వీడియోపై బీజేపీ ఆగ్రహం
- ఢిల్లీ పోలీసులకు కేంద్ర హోంశాఖ సిబ్బంది ఫిర్యాదు
- రంగంలోకి దిగిన పోలీసులు..నోటీసులు జారీ

వివరాలు 2లో

## నామినేషన్ల ఉపసంహరణ
# గడువు ముగిసింది

- వందమంది నామినేషన్లు ఉపసంహరణ
- 17 పార్లమెంటు స్థానాల్లో 525 మంది పోటీ
- మల్కాజిగిరిలో అత్యధికంగా 15 మంది
- ఆదిలాబాద్, సికింద్రాబాద్ లో ఒక్కొక్కరు ఉపసంహరణ

వివరాలు 2లో

## మోదీ కర్ణాటకకు ఏం ఇవ్వలేదు
# ఖాళీ చెంబు తప్ప

- పదేళ్లలో మోదీ సర్కార్ పాలనలో హామీలే మిగిలాయి: సీఎం రేవంత్




**విశాలభారతి, హైదరాబాద్:** కర్ణాటకలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కలిసి ఎన్నికల ప్రచారసభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఇక్కడి నుంచి తొమ్మిదిసార్లు శాసనసభ్యునిగా, రెండు సార్లు ఎంపీగా ఖర్గే కొనసాగారన్నారు. ఇప్పుడు ఏఐసీసీ అధ్యక్షుడుగా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర

మిగతా 2లో

# కాంగ్రెస్‌లో చేరిన గుత్తా అమిత్ రెడ్డి

## దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు



**విశాల భారతి,స్టేట్ బ్యూరో:** బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు గుత్తా అమిత్‌రెడ్డి హస్తం పార్టీలో చేరారు. ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భారత్ రాష్ట్ర సమితికి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అధికారాన్ని కోల్పోవడంతో నాయకులంతా ఇతర పార్టీల్లోకి వరుస కడుతున్నారు. ఇప్పటికే పలువురు గులాబీ కండువాను పక్కకు పెట్టగా, ఇంకా కొంతమంది నేతలు కూడా పార్టీకి గుడ్ బై చెప్తారని ప్రచారం జోరుగా సాగుతోంది. మరోవైపు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, ఇతర నేతలు పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్, బీజేపీలో చేరారు. తాజా పరిణామాలన్నీ బీఆర్ఎస్ హైకమాండ్‌కు ఇబ్బందికరంగా మారాయి.

తాజాగా శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు గుత్తా అమిత్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో హస్తం కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అమి కలిశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి

మిగతా 2లో

## సీఎం విధులకు ఎవరైనా అంతకాలం
# దూరంగా ఉండొచ్చా?

## కేజ్రీవాల్ అరెస్టుపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** ముఖ్యమంత్రిగా కొనసాగాలా వద్దా అనే నిర్ణయం అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగతమని ఢిల్లీలో హైకోర్టు వ్యాఖ్యానించింది. కానీ ఆయన అందుబాటులో లేకపోవడం, ఢిల్లీ మున్సిపల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం వంటివి అందుకోవడానికి అడ్డుకారాదని తేల్చి చెప్పింది. దానర్థం పిల్లల ప్రాథమిక హక్కులను కాలరాయడం కాదని మండిపడింది. ఎమ్సీడీ పాఠశాలల విద్యార్థులు వారి రాజ్యాంగ, చట్టబద్ధమైన హక్కులకు అనుగుణంగా ఉచిత పుస్తకాలు, రైటింగ్ మెటీరియల్, యూనిఫాం పొందేందుకు అర్హులని కోర్టు పేర్కొంది. వేసవి సెలవులకు పాఠశాలలు మూసివేయనున్నందున, రూ.5 కోట్ల పరిమితితో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఎమ్సీడీ కమిషనర్ను కోర్టు ఆదేశించింది. పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సరఫరా చేయకపోవడంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ అంశంపై తాత్కాలిక ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్, జస్టిస్

మిగతా 2లో



# తెలంగాణ లూటీ

**మొదటిపేజీ తరువాయి**

మోదీ ఎప్పుడూ పేదలు, రైతులు, మహిళల గురించే ఆలోచిస్తారు.

**బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలింది**

కేంద్రం పదేళ్లుగా తెలంగాణకు అన్ని రకాలుగా సాయం చేసింది. తెలంగాణకు ఇచ్చే పన్నుల వాటా 3 రెట్లు పెరిగింది. కానీ, భారాస ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అవినీతి రాజ్యమేలింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన కూడా చూస్తున్నాం. ఇండియా కూటమిని ఆయా పార్టీల వారసుల కోసమే ఏర్పాటు చేశారు. కూటమిలోని నేతలంతా కుంభకోణాలకు పాల్పడ్డారు. కేసీఆర్ కుమార్తె కవిత దిల్లీ మద్యం కేసు కుంభకోణంలో జైలులో ఉన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎక్కడ చూసినా అనేక కుంభకోణాలు, అవినీతే. వారి ప్రభుత్వంలో సంఘవ్యతిరేక శక్తులన్నీ విజృంభిస్తాయి''అని నడ్డా అన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన గుత్తా అమిత్ రెడ్డి



**మొదటిపేజీ తరువాయి**

ఆహ్వానించారు. గుత్తా అమిత్‌రెడ్డి నల్గొండ లేదా భువనగిరి లోక్‌సభ స్థానాల్లో ఏదో ఒక చోట పోటీ చేయాలని భావించారు. అయితే ఆయన నల్గొండ నుంచి అవకాశం కల్పిస్తే పోటీ చేస్తానని సంసిద్ధత వ్యక్తం చేసినట్లుగా అప్పట్లో ప్రచారం జరిగింది. అమిత్‌కు టికెట్ ఇచ్చే విషయమై నల్గొండ జిల్లా బీఆర్ఎస్ నేతలు కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. జిల్లాకు చెందిన గులాబీ పార్టీ సీనియర్ నేత ఒకరు ఇందులో కీలక పాత్ర పోషించారు. దీంతో గుత్తా అమిత్‌రెడ్డి సందిగ్ధంలో పడిపోయారు. స్థానికంగా పార్టీ నేతలు సహకరించనప్పుడు పోటీ చేయాల్సిన అవసరం తమకు లేదని ఆయన బీఆర్ఎస్ అధిష్ఠానానికి స్పష్టంగా చెప్పినట్లుగా తెలిసింది. ఈ పరిణామాల అనంతరం గుత్తా అమిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఊహాగానాలు వినిపించాయి. ఈ ప్రచారానికి బలం చేకూర్చే విధంగా ఆయన సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డితో ఇటీవలే భేటీ అయిన సంగతి తెలిసిందే

# మోదీ కర్ణాటకకు ఏం ఇవ్వలేదు

**మొదటిపేజీ తరువాయి**

పోషిస్తున్నారన్నారు. కర్ణాటక నుంచి 26ఎంపీలను బీజేపీకి ఇస్తే, మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఒకటే కేబినెట్ పదవని దుయ్యబట్టారు.

కర్ణాటకలోని గుర్మిట్కల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ నియోజకవర్గం నుంచి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా మల్లిఖార్జున ఖర్గే గెలిచారని వివరించారు. 1972లో మొదటిసారిగా మీరు ఎన్నుకున్న ఖర్గే, ఏఐసీసీ అధ్యక్షుడుగా ఇప్పుడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు. దశల వారీగా కర్ణాటకలో జరుగుతున్న లోక్సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా అక్కడ తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. గుర్మిట్కల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని, మీరు ఇచ్చిన స్ఫూర్తితోనే కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ప్రజలపై ప్రశంసల వర్షం కురిపించారు. ఐదు గ్యారంటీలను కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కార్ కచ్చితంగా అమలు చేసిందన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణలోనూ అధికారం చేజిక్కుంచుకున్న హస్తం పార్టీ, ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసిందని చెప్పుకొచ్చారు. పదేళ్లలో మోదీ సర్కార్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. కర్ణాటకలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కలిసి ఎన్నికల ప్రచారసభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఇక్కడి నుంచి తొమ్మిదిసార్లు శాసనసభ్యునిగా, రెండు సార్లు ఎంపీగా ఖర్గే కొనసాగారన్నారు. ఇప్పుడు ఏఐసీసీ అధ్యక్షుడుగా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కర్ణాటక నుంచి 26ఎంపీలను బీజేపీకి ఇస్తే, మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఒకటే కేబినెట్ పదవని దుయ్యబట్టారు.

## సీఎం విధులకు ఎవరైనా అంతకాలం

# దూరంగా ఉండొచ్చా?

**మొదటిపేజీ తరువాయి**



మన్మీత్ పీఎస్ అరోరా సోమవారం విచారణ జరిపారు. 'జాతీయ, ప్రజాప్రయోజనాల దృష్ట్యా ముఖ్యమంత్రి పదవిలో ఉన్న ఏ వ్యక్తి కూడా చాలా కాలం పాటు అజ్ఞాతంలో ఉండకూడదు లేదా గైర్హాజరు కాకూడదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నప్పుడు ఎలాంటి ముఖ్యమైన నిర్ణయం తీసుకోలేమని చెప్పడం తప్పు' అని ధర్మాసనం పేర్కొంది. ఏ రాష్ట్రంలోనైనా ముఖ్యమంత్రి పదవి అలంకారప్రాయం కాదని కోర్టు తెలిపింది. వరదలు, అగ్ని ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు వంటి ఏవైనా సంక్షోభాల్ని ఎదుర్కోవడానికి పదవిలో ఉన్న వ్యక్తి 24*7 అందుబాటులో ఉండాలని స్పష్టం చేసింది. మద్యం కుంభకోణం కేసులో అరెస్టు అయిన కేజ్రీవాల్కు బెయిల్ ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లకుండా నేరుగా సర్వోన్నత న్యాయస్థానానికి ఎందుకు వచ్చారని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయని కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు నివేదించారు. ఆప్ అధినేతను 'అక్రమంగా అరెస్ట్' చేయడం కూడా వాటిలో ఒకటని వివరించారు. ఈ పిటిషన్పై సుప్రీంకోర్టులో మంగళవారం వాదనలు కొనసాగనున్నాయి.202122కు మద్యం పాలసీ రూపకల్పనలో అవినీతి, మనీలాండరింగ్ జరిగాయన్న కేసులో అరవింద్ కేజ్రీవాల్ను ఎన్ఫోర్స్మెంట్ డైరక్టరేట్ మార్చి 21న అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయన జుడీషియల్ కస్టడీలో భాగంగా దిల్లీలోని తిహాడ్ జైలులో ఉన్నారు.

# నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వంద మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత 17 పార్లమెంటు స్థానాల్లో 525 మంది పోటీలో నిలిచారు. మల్కాజిగిరిలో అత్యధికంగా 15 మంది, భువనగిరిలో 12, మెదక్, నల్గొండలో తొమ్మిది మంది, హైదరాబాద్లో ఎనిమిది మంది, పెద్దపల్లి, జహీరాబాద్లో ఏడుగురు, వరంగల్, ఖమ్మంలో ఆరుగురు, కరీంనగర్లో ఐదుగురు, మహబూబ్నగర్లో నలుగురు, నిజామాబాద్, చేవెళ్లలో ముగ్గురు, నాగర్కర్నూలు, మహబూబాబాద్లో ఇద్దరు, ఆదిలాబాద్, సికింద్రాబాద్ లో ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లను వెనక్కి తీసుకున్నారు.నామినేషన్ల ఉపసంహరణ తర్వాత అత్యధికంగా సికింద్రాబాద్లో 45 మంది, అతితక్కువగా ఆదిలాబాద్లో 12 మంది పోటీలో ఉన్నారు. పెద్దపల్లిలో 42, కరీంనగర్లో 28, నిజామాబాద్లో 29, జహీరాబాద్లో 19, మెదక్లో 44, మల్కాజిగిరిలో 22, హైదరాబాద్లో 30, చేవెళ్లలో 43, మహబూబ్నగర్లో 31, నాగర్కర్నూలులో 19, నల్గొండలో 22, భువనగిరిలో 39, వరంగల్ లో 42, మహబూబాబాద్ లో 23, ఖమ్మంలో 35 మంది లోక్సభ బరిలో ఉన్నారు.,మరోవైపు రాష్ట్రంలో లోక్సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి వికాస్రాజ్ తెలిపారు. రాష్ట్రంలో 3.32 కోట్ల మంది ఓటు హక్కు వినియోగానికి వీలుగా 35,808 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గతేడాది నవంబరులో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసిన కేంద్రాల్లోనే ఓటు వేయవచ్చని స్పష్టం చేశారు.రాష్ట్రానికి ఎన్నికల కారణంగా 155 కంపెనీల సాయుధ బలగాలు వచ్చాయని మరో 50 కంపెనీలను కేటాయించాలని కోరినట్లు వివరించారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 375 కంపెనీల బలగాలు వచ్చాయని తెలిపారు. ఈ దఫా దేశవ్యాప్తంగా వివిధ దశల్లో పోలింగ్ జరగనుండటంతో వాటి సంఖ్య తగ్గిందని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 60 వేల యూనిఫాం సర్వీసు ఉద్యోగులతో పాటు, పక్క రాష్ట్రాల నుంచి 20 వేల పోలీసు బలగాలు రాష్ట్రానికి రానున్నాయని తెలిపారు.




# రేవంత్‌కు సమన్లు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేశారు. కేంద్ర మంత్రి అమిత్‌షాకు సంబంధించిన ఫేక్ వీడియోల కేసులో రేవంత్‌కు పోలీసులు ఈ సమన్లు అందించారు. మే 1న విచారణకు ఢిల్లీకి రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉపయోగించిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌స్‌ను సైతం విచారణకు తీసుకురావాలన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌కు చేరుకున్న ఢిల్లీ పోలీసులు సమన్లు అందజేశారు.

హోం మంత్రిత్వ శాఖ, బీజేపీ పార్టీ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేవంత్‌కు పోలీసులు సమన్లు పంపడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇదిలా ఉండగా.. అమిత్ షా ఇటీవల తెలంగాణ పర్యటించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు.

అయితే, షా ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరోవైపు ఫేక్ వీడియోపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. ఈ మేరకు నకిలీ వీడియోలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హోంశాఖ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపింది. అదే సమయంలో ఈ వ్యవహారంలో పలు రాష్ట్రాల్లోనూ కేసులు నమోదయ్యాయి.

# రేవంత్.. నిన్ను కోర్టుకు లాగుతాం

- బీజేపీ మీద తప్పుడు ప్రచారం చేస్తావా?
- శాంతి భద్రతలకు విఘాతం కలిగితే ఊరుకోం
- కేంద్రంలో హంగ్ అని కేసీఆర్ కలలు గంటున్నాడు
- బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆడియో, వీడియో మార్ఫింగ్ దేశ భద్రతకు సంబంధించిన అంశమని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రిజర్వేషన్లపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే కోర్టుకు లాగుతామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి మాటలతో శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశముందన్నారు. హైదరాబాద్ కేంద్ర పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

"సీఎం స్థాయిని రేవంత్‌రెడ్డి దిగజార్చుతున్నారు. రిజర్వేషన్ల ఆరోపణలతో ఆయన తన విశ్వసనీయత కోల్పోయారు. సీఎంగా రేవంత్.. ప్రతిపక్షనేతగా కేసీఆర్ ఉండటం తెలంగాణ ప్రజల కర్మ. కృష్ణా జలాల వాటాల్లో 299 టీఎంసీలపై సంతకం పెట్టింది కేసీఆర్ కాదా? కేంద్రంలో హంగ్ వస్తుంది.. చక్రం తిప్పుతానని కేసీఆర్ కలలు కంటున్నారు. సొంత ఎమ్మెల్యేలను కాపాడుకోలేని ఆయన.. దిల్లీలో చక్రం తిప్పుతాననటం హాస్యాస్పదంగా ఉంది. రిజర్వేషన్లు ఎత్తివేస్తారు.. హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేస్తారని కాంగ్రెస్, భారాస కలిసి తప్పుడు ప్రచారం చేస్తున్నాయి''అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రిజర్వేషన్లు తీసివేసేది లేదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా స్పష్టం చేశారని గుర్తు చేశారు.

**బీజేపీలో చేరిన నేతలు**

కేంద్రమంత్రులు మురుగన్, కిషన్ రెడ్డి సమక్షంలో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేతకాని, మాజీ మంత్రి పెద్దిరెడ్డి తదితరులు భాజపాలో చేరారు. సంక్షేమ పథకాల అమలు, దేశాభివృద్ధి కోసం నరేంద్ర మోదీ అహర్నిశలు కృషి చేశారని, ఆయన్ను మూడోసారి ప్రధాని చేయడం కోసం భాజపాలో చేరినట్లు వెంకటేష్ నేతకాని, పెద్దిరెడ్డి తెలిపారు.

# రేవంత్ కంటే కేసీఆరే నయం

- సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయి
- కరెంటు లేదు
- మాదిగ జాతిని బొంద పెట్టే ప్రయత్నం
- మోత్కుపల్లి నర్సింహులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



పరిపాలనలో రేవంత్ రెడ్డి కంటే కేసీఆరే నయం అనిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాదిగ జాతిని ఎదగకుండా బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన మండిపడ్డారు. హైదరాబాద్‌లో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు.రేవంత్ కంటే కేసీఆరే నయం అనిపిస్తుంది. సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయి. కరెంటు లేదు. దళితబంధు లేదు. రైతు బంధు లేదు. తులం బంగారం లేదు. రూ. 2500 మహాలక్ష్మి పథకం లేదు. ఈ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నడుస్తుంది. రేవంత్ రెడ్డిని కలుస్తున్న వాళ్ళు మొత్తం రియల్ ఎస్టేట్ వ్యాపారులే. వారు తప్ప, పేదలు ఎవరు రావట్లేదు. పేరుకి ప్రజాపాలన అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. ప్రగతి భవన్‌లో ప్రజాపాలన అని పెట్టి 3 రోజులకే ముసేశారు. ఒక్కసారి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మళ్ళీ ఎందుకు రాలేదు? అంత పని ఏం ఉంది? అని మోత్కుపల్లి నర్సింహులు నిలదీశారు.సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క స్కీమ్ మీద కూడా దృష్టి పెట్టడం లేదు. ఏమైనా అంటే పైసల్ లేవు.. పైసల్ లేవు అంటావు.. పైసల్ ఉంటే నువ్వు ఎందుకు, పైసల్ లేకున్నా పనులు చేయగలిగిన వాడే సమర్థుడు. ఇదేమి వ్యాపార సంస్థ కాదు.. ప్రజాసంస్థ అని కాంగ్రెస్ నేత మోత్కుపల్లి నరసింహులు పేర్కొన్నారు.

## ఓయూలో తాగునీటి,

# విద్యుత్ కొరత

**రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఫైర్ • కేసీఆర్ తీవ్ర స్థాయిలో మండిపాటు**

**విశాల భారతి, హైదరాబాద్:**



ఉస్మానియా యూనివర్సిటీలో తాగు నీటి, విద్యుత్ కొరత కారణంగా విద్యార్థులు గత నాలుగైదు రోజుల నుంచి ఆందోళన బాట పట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో గత నాలుగు నెలలుగా విద్యుత్, సాగునీరు, తాగునీటి సరఫరాపై సీఎం, డిప్యూటీ సీఎం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేసీఆర్ ట్వీట్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ జారీ చేసిన నోటీసులే తాగునీటి, విద్యుత్ కొరతకు నిదర్శనమని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో విద్యుత్, తాగు, సాగునీరు ఎద్దడి ఉన్నమాట వాస్తవం అని కేసీఆర్ స్పష్టం.కరెంట్ కొరత, తాగునీటి ఇబ్బంది కారణంగా విద్యార్థులు హాస్టళ్లను ఖాళీ చేసి ఇంటికి వెళ్లిపోవాలని ఓయూ చీఫ్ వార్డెన్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యుత్, తాగునీటి కొరత కారణంగా విద్యార్థులు ఓయూలో ధర్నా చేపట్టారు. ఒక్క ట్యాంకర్ నీళ్లు దేనికి సరిపోతాయని ఓయూ అధికారులను విద్యార్థినులు నిలదీశారు. ఓయూ చీఫ్ వార్డెన్‌ను విద్యార్థులు కలిసి తాగు నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ఎమర్జెన్సీకి నేను బాధితురాలినే

**వారికి రాజ్యాంగం గురించి మాట్లాడే హక్కు లేదు • మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఎన్నికల ప్రచారం ద్వారా తెలంగాణ ప్రజలను కలిసే అవకాశం వచ్చిందని మాజీ గవర్నర్, బీజేపీ ఎంపీ అభ్యర్థి తమిళిసై సౌందరరాజన్ ఆనందం వ్యక్తం చేశారు. దేశంలో బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ హయంలో విధించిన ఎమర్జెన్సీ వల్ల తాను ఓ బాధితురాలేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ హైదరాబాద్లో పార్టీ నేతలతో ఆమె సమావేశమయ్యారు. ఎన్నికల ప్రచారంతో తెలంగాణ ప్రజలను మరోసారి కలిసే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర మాజీ గవర్నర్, దక్షిణ చెన్నై బీజేపీ అభ్యర్థి తమిళిసై సౌందరరాజన్ అన్నారు. రాష్ట్ర ప్రజలను మరోసారి కలిసే అవకాశం కల్పించిన అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో ప్రచారం చేస్తానని తెలిపారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మెజార్టీ స్థానాలు గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేసిన తమిళిసై, ఫలితాల తరవాత తెలంగాణ నుంచి ఎక్కువ మంది కేంద్ర మంత్రులుగా ఉంటారన్నారు. సౌత్ చెన్నైలో హోరా హోరీ పోటీ నెలకొన్నప్పటికీ తాను విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లను తీసివేసే ప్రసక్తే లేదని, దీనిపై కేంద్రం క్లారిటీ ఇచ్చిందని స్పష్టం చేశారు. రిజర్వేషన్లు తొలగిస్తారంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ఎమర్జెన్సీ విధించింది ఎవరని ప్రశ్నించారు. ఎమర్జెన్సీ సమయంలో బాధితురాలిగా తాను ఉన్నారని తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. ఆ సమయంలో తన తండ్రిని అరెస్ట్ చేశారని, అప్పుడు ఎంతో ఇబ్బంది పడ్డామని అవేదన వ్యక్తం చేశారు. అలాంటి పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడే హక్కు లేదని విమర్శించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేసి ఇటీవల జరిగిన లోక్సభ ఎన్నికల్లో ఆమె తమిళనాడులో చెన్నై సౌత్ నుంచి బీజేపీ తరఫున పోటీ చేశారు. తమిళనాడులో పోలింగ్ ముగియడంతో తెలంగాణలో పది రోజుల పాటు ప్రచారం నిర్వహించేందుకు వచ్చారు. గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తరువాత తొలిసారి రాష్ట్రానికి వచ్చిన తమిళిసై నేరుగా బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. తొలిసారి పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆమెకు శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. మరోవైపు తెలంగాణలో అత్యధిక స్థానాలను గెలుచుకునేందుకు బీజేపీ ప్రణాళికలు రచిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి బీజేపీ నేతలు ప్రచారానికి వస్తున్నారు.










# ఆగమైన ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నాం

- బీఆర్ఎస్ ది విధ్వంసం.. మాది సంక్షేమం
- స్వల్పకాలంలో నే ఎంతో చేశాం.. ఇంకా చాలా చేస్తాం
- పాల్వంచలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి
- ప్రచార సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**పాల్వంచ,విశాలభారతి:**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి అప్పగించారని, ఆగమైన ఆర్థిక వ్యవస్థను ప్రజా సంక్షేమం కోసం మా ప్రభుత్వం గాడిన పెడుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ..పాల్వంచ లో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి అయ్యప్పస్వామి సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ.7 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని ఆర్థికంగా కేసీ ఆర్ దెబ్బ తీశారని అన్నారు. అయినా.. లోటు ను సరిచేస్తూ.. ప్రజల కోసం ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేస్తున్నామని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమలు, ప్రాజెక్టులు ఆరోజు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఏర్పాటు చేసినవే అని అన్నారు. రఘురాం రెడ్డి ప్రజలకు అండగా నిలుస్తారని, గొప్ప విజయాన్ని అందించాలని కోరారు.

### రఘు రాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించండి..: పొంగులేటి

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రజా సేవ చేసేందుకు పోటీ చేస్తున్న రఘు రాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కేసీఆర్ మాయమాటలు, కల్లబొల్లి కబుర్లు ఎవరూ నమ్మొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సీపీఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ పోలీసుల సోదాలు

### రూ.104 కోట్ల నగదు సీజ్

**విశాల భారతి,స్టేట్ బ్యూరో :**



తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈసీ ఆదేశాలతో క్షేత్రస్థాయిలో అధికారులు విస్తృత సోదాలు చేపడుతున్నారు. ఎక్కడిక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి సోదాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ తనిఖీల్లో భారీగా నగదు, బంగారం, ఇతర వస్తువులు పట్టుబడుతున్నాయి. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చాక ఇప్పటి వరకు జరిగిన తనిఖీల్లో రూ.104 కోట్ల నగదు, మద్యం, మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అందులో రూ.63కోట్లకు పైగా నగదు, రూ.5.38 కోట్ల విలువ గల మద్యం, దాదాపు రూ.7కోట్ల 12 లక్షల విలువ గల మాదకద్రవ్యాలు, రూ.21.34 లక్షలకు పైగా విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. 7,174 లైసెన్స్ కలిగిన ఆయుధాలు సీజ్ చేసినట్లు వెల్లడించారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న కారణంగా అధిక మొత్తంలో డబ్బుతో ప్రయాణించినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లేని పక్షంలో వాటిని సీజ్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## ఇరన్ చేశారా? ఫోటోకు ఫోజులిచ్చారా

### దగ్గరుండి ఫొటోలు దిగిన మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ మేయర్ కావ్య

**జవహర్ నగర్, విశాలభారతి:**

ప్రచారం చేస్తున్నారా? లేక ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారా.. చేసేది ఏంది.. చేయాల్సింది ఏంది.. ఈ ఫోటోలో కనిపిస్తున్న బీఆర్ఎస్ నాయకడు ఏం చేస్తున్నారు.. ఓటర్లను మభ్య పెట్టడానికేనా ఈ బూటకపు ప్రచారాలు చేసేది అని ప్రజలు ఏంటి ఇదని ఆలోచిస్తున్నారు.. కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలో సోమవారం మాజి మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కార్పోరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య నిర్వహించిన కార్యక్రమంలో క్లిక్ మన్న ఫోటో..




## మే మొదటి వారంలో దోస్త్ షెడ్యూల్

### కసరత్తు చేస్తున్న ఉన్నత విద్యామండలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

డిగ్రీలో ప్రవేశాలకు నిర్వహించే దోస్త్ షెడ్యూల్ పై తెలంగాణ ఉన్నత విద్యామండలి కసరత్తు చేస్తోంది. మే నెల మొదటి వారంలో దోస్త్ నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు డిగ్రీలో చేరేందుకు దోస్త్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే ఇంటర్ ఫలితాలను బోర్డు వెల్లడించింది. కాగా దోస్త్ నోటిఫికేషన్ కోసం పలువురు విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. ఈఏపీసెట్ పరీక్ష నిర్వహణలో బిజీగా ఉన్న ఉన్నత విద్యామండలి అధికారులు మే మొదటి వారంలోనే దోస్త్ షెడ్యూల్ ను రిలీజ్ చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం

## ఐవీఎంఏ అధ్యక్షులుగా భారత్ బయోటెక్ ఛైర్మన్ కృష్ణ ఎల్ల




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఇండియన్ వ్యాక్సిన్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐవీఎంఏ)కి అధ్యక్షుడిగా భారత్ బయోటెక్ సంస్థ ఛైర్మన్ కృష్ణ ఎల్ల బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఐవీఎంఏ ప్రకటన విడుదల చేసింది. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగున్నట్టు ఐవీఎంఏ స్పష్టం చేసింది. మాజీ అధ్యక్షుడు అదర్ సి పూనావాలా నుంచి కృష్ణ ఎల్ల బాధ్యతలు స్వీకరించారు.బయోలాజికల్ ఈ మేనేజింగ్ డైరెక్టర్ మహిమా దాట్ల ఉపాధ్యక్ష బాధ్యతలు చేపట్టనుండగా భారత్ బయోటెక్ సీఎఫ్ఓ శ్రీనివాస్ కోశాధికారిగా, డాక్టర్ హర్షవర్ధన్ ఐవీఎంఏ డైరెక్టర్ జనరల్గా కొనసాగనున్నట్టు తెలిపింది. ఈ సందర్భంగా ప్రాణాలను కాపాడే వ్యాధి నిరోధక టీకాలను అందరికీ అందించటమే లక్ష్యంగా పనిచేయనున్నట్టు కృష్ణ ఎల్ల తెలిపారు.

# మరిచిపోలేని ప్రకృతి అందాలు..

### ఆకట్టుకునే అద్భుతమైన హిల్ స్టేషన్లు.. ఇండియాలో తప్పకుండా చూడాల్సిన ప్రదేశాలు

**విశాలభారతి**

వేసవి సెలవుల్లో చాలామంది ప్రత్యేక పర్యాటక ప్రదేశాలకు వెళ్తుంటారు. కొందరు ఆధ్యాత్మిక ప్రాంతాల సందర్శనకు వెళ్తే, మరికొందరు ప్రకృతి అందాలను చూసేందుకు ఆసక్తి చూపుతారు. భారతదేశంలోని 29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలలో, అనేక అద్భుతమైన హిల్ స్టేషన్లు ఉన్నాయి. అయితే వీటిలో జీవితకాలంలో ఒక్కసారి అయినా తప్పకుండా సందర్శించాల్సిన కొన్ని ప్రదేశాలు ఉన్నాయి.

### హళేబీడు, కర్ణాటక..

ర్ణాటక రాష్ట్రంలోని హాసన్ జిల్లాలో ఉన్న హళేబీడు ఒక చిన్న పట్టణం. ఒకప్పుడు హోయసల సామ్రాజ్యం రాజధానిగా విరాజిల్లిన ఈ పట్టణం, అద్భుతమైన దేవాలయాలకు ప్రసిద్ధి చెందింది. ప్రతి సంవత్సరం వేలాది మంది పర్యాటకులు ఈ చారిత్రక ప్రదేశాన్ని సందర్శిస్తారు. వేసవి సమయంలో కూడా వాతావరణం చల్లగా, ఆహ్లాదకరంగా ఉంటుంది. హళేబీడుకు చేరుకోవడానికి బెంగళూరు, మైసూరు వంటి ప్రధాన నగరాల నుంచి బస్సులు, రైలు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

### తవాంగ్, అరుణాచల్ ప్రదేశ్..

అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ ప్రాంతంలో ఉన్న తవాంగ్, టిబెట్‌లోని లాసా తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద బౌద్ధ మఠానికి నిలయం. ఆరవ దలైలామా జన్మస్థలంగా ప్రసిద్ధి చెందిన ఈ పట్టణం టిబెటన్ బౌద్ధులకు ఒక ప్రముఖ పుణ్యక్షేత్రం.

### ఖజ్జియర్, హిమాచల్ ప్రదేశ్..

దేవదారు చెట్ల అందాలతో ఆకట్టుకునే ఖజ్జియర్, ఒక అందమైన పర్యాటక ప్రదేశంగా నిలుస్తోంది. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని చంబా లోయలో దాగి ఉన్న ఈ హిమాలయ పట్టణంలో చూసేందుకు ఎన్నో ప్రకృతి సౌందర్యాలు ఉన్నాయి. ఖజ్జియార్ మైదానం పచ్చని గడ్డితో చూసేందుకు ఎంతో అందంగా కనిపిస్తుంది ఇక్కడ గుర్రపు స్వారీ, పారాగ్లైడింగ్ వంటి అడ్వెంచర్స్ చేయవచ్చు. ఇవి గుర్జర్ రాజవంశానికి చెందిన రాజులకు చెందినవి.



### కుద్రేముఖ్, కర్ణాటక..

కుద్రేముఖ్ అనేది ఒక అందమైన పర్వత శ్రేణి. ఇది కర్ణాటక రాష్ట్రంలోని చిక్కమగళూరు జిల్లాలో ఉంది. ఈ మౌంటెన్ రేంజ్ మలబార్ ట్రోగన్, మలబార్ విజిల్ థ్రష్, ఇంపీరియల్ పెజియన్ వంటి అనేక రకాల పక్షులకు నిలయం. ఈ ప్రాంత ఉష్ణమండల జీవవైవిధ్యం చాలా సుసంపన్నంగా ఉండటం వల్ల దీనిని ప్రపంచంలోని 34 బయోలాజికల్ హాట్‌స్పాట్‌స్‌లో ఒకటిగా ప్రకటించారు.

### మాప్లిన్నోంగ్, మేఘాలయ..

మేఘాలయ రాష్ట్రంలో ప్లిన్నోంగ్, ఆసియాలోనే అత్యంత పరిశుభ్రమైన గ్రామంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి ప్రజలు ఎకో-ఫ్రెండ్లీ లైఫ్‌స్టైల్ లీడ్ చేస్తున్నారు. పచ్చని పరిసరాలు, జలపాతాలు, పండ్ల తోటలు, తాటి చెట్లతో ఈ గ్రామం మనసును దోచేస్తుంది. ఈ విలేజ్‌లో నోహ్వాట్ లివింగ్ రూట్ బ్రిడ్జ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. మాప్లిన్నోంగ్ గ్రామంలో వ్యర్థాలను వెదురుతో తయారుచేసిన డస్ట్‌బిన్లలో సేకరించి, ఎరువుగా ఉపయోగిస్తారు

## సీఎస్ పేరుతో ఫేక్ కాల్స్

### సైబర్ టీమ్ కు శాంతికుమారి కంప్లైంట్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



రాష్ట్రంలో సైబర్ నేరగాళ్ల మోసాలు ఎక్కువవుతున్నాయి. సామాన్య ప్రజలకు ఆశ చూపించి నగదును తీసుకోవడం, వారి అకౌంట్లు నుంచి సమాచారాన్ని పొందడం చేస్తున్నారు. మరికొందరికి స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టాలని ఆశ చూపిస్తున్నారు. ఇలానే ఇంకొంత మందికి ప్రైజ్ మనీ పేరుతో నిలువు దోపిడి చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసుకుని ప్రజలను మోసం చేస్తున్నారు. కేటుగాళ్లు సామాన్య ప్రజలనే కాదు అధికారులను కూడా వదలడం లేదు. తాజాగా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి కూడా బెడద తప్పలేదు. తన ఫొటో డీపీగా పెట్టుకోని మోసాలు చేస్తున్నారని సైబర్ క్రైమ్ పోలీసులకు సీఎస్ శాంతి కుమారికి ఫిర్యాదు చేశారు.నేపాల్ దేశానికి చెందిన +977 9844013103 నంబర్తో కొందరు ఫోన్లు, మెసేజ్లు చేసి మోసాలు చేస్తున్నారని పోలీసులు శాంతి కుమారి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అప్రమత్తమైన ఆమె సీఎస్ కార్యాలయం ప్రతినిధి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు



## వాహనాల తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ రోలెక్స్

- **నార్కోటిక్ డ్రగ్స్ ను గుర్తించడంలో శిక్షణ పొందిన డాగ్ రోలెక్స్**

**సూర్యాపేట, విశాలభారతి**: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా అక్రమ డబ్బు, మద్యం, విలువైన వస్తువులు, డ్రగ్స్ లాంటి అక్రమ రవాణాను నిరోధించడం లో భాగంగా జిల్లా పోలీసు అంతరాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దుల వెంట ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి రౌండ్ ది క్లాక్ పటిష్టంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 65 హైదరాబాద్ విజయవాడ హైవే పై టేకుమట్ల వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా సరిహద్దు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ నిర్వహిస్తున్నారు. డ్రగ్స్ నివారణలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ రోలెక్స్ డాగ్ నార్కోటిక్ డ్రగ్స్ ను గుర్తించడంలో నైపుణ్యం కలిగి ఉండటంతో పాటు గతంలో అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ నందు ప్రతిభ చూపి నార్కోటిక్ విభాగంలో డాగ్ రోలెక్స్ బహుమతి పొందినది. ఈ తనిఖీల్లో చెక్ పోస్ట్ సిబ్బంది, డాగ్ హ్యాండిలర్ ఉన్నారు.



## సీపీఐ సభను జయప్రదం చేయండి

- **నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ స భ్యు లు**

**మరిపెడ, విశాలభారతి:** ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం ఈ నెల 3న మానుకోటలో సిపిఐ నిర్వహించే సభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.సిపిఐ మరిపెడ మండల కార్యవర్గ సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో పాలన గావిస్తున్న బిజెపి నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించకపోగా, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో పూర్తిగా విఫలమై, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, దేశ సంపదను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు బరితెగించి కట్టబెడుతు, మత విద్వేషాలను రెచ్చగొట్టి మరోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నించే బిజెపికి, తెర వెనక మిత్రుడైన బిఆర్ఎస్ కు ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మే 3న మానుకోటలో జరిగే పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అభ్యర్థి బలరాం నాయక్ లు హాజరవుతున్నారు. కాబట్టి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సి పి ఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అబ్దుల్ రషీద్ మల్లె పాక యాకయ్య నారాయణ, సైదులు, వెంకటేష్, కార్తీక్,వెంకన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గడ్డివాము బాధితుడుని పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి విశాల భారతి:**వనపర్తి పట్టణం నాలుగవ వార్డు నర్సింగాయపల్లికి చెందిన కుమ్మరి నాగన్న తన గేదెల కోసం సమకూర్చుకున్న ఏడు ట్రాక్టర్ల వరి గడ్డి వాముకు ఈనెల 27న నిప్పంటుకొని పూర్తిగా కాలిపోయింది. 30 గేదెలను పెంచుకుంటూ తద్వారా వచ్చే పాడిని విక్రయిస్తూ జీవనోపాధి కొనసాగించే ఆ కుటుంబం గేదెల కోసం సమకూర్చుకున్న గడ్డి పూర్తిగా కాలిపోవడంతో మూగజీవాలకు ఆహారం ఏర్పాటు చేయలేక నానా యాతన పడుతున్నారని తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ మేఘ రెడ్డి బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తక్షణ సహాయంగా గేదెలకు పశుగ్రాసాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సహాయం చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి మరింత పశుగ్రాసం వారికి అందేలా చూస్తానని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే ఇచ్చిన భరోసాకు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ముంబై మన్నెంకొండ, శేఖర్ రెడ్డి, నందిమల్ల చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## 2 కిలోల గంజాయి పట్టివేత

- **ఇద్దరిపై కేసు నమోదు,రిమాండ్ కి త ర లిం పు . . . . . . .**

**బాల్కొండ,విశాలభారతి:**గంజాయి విక్రయిస్తున్న ఇద్దరినీ పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కి పంపినట్లు బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ ఎస్సై వినయ్ తెలిపారు.ఎస్సై వినయ్ తెలిపిన వివరాల ప్రకారం ఇద్దరు వ్యక్తులు గంజాయి సరఫరా చేయడానికి వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి వెంకటపూర్ రోడ్డులో ఉన్న సాయి కృష్ణ రైస్ మిల్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారని అన్నారు.వారిని ఆపి వారి దగ్గర ఉన్న సంచిని తనీఖీ చేయగా అందులో నిషేధిత గాంజాయి దొరికిందన్నారు.దానిని పంచనామా నిర్వహించి సీజ్ చేసి తూకం వేయగా 2కిలోల 100గ్రాల,బరువు ఉందన్నారు. తరువాత వారిని విచారించగా నిర్మల్ జిల్లాకి చెందిన సయ్యద్ అజీమ్(30),షేక్ అద్నాన్ సోహెల్(20) అని తెలిపారు. వీరిద్దరూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలి అనే దురు ద్దేశంతో మహారాష్ట్ర నుండి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి బాల్కొండ, వేల్పూర్,భీమ్‌గల్ మండలాల యువతని టార్గెట్ చేసి వారికి ఎక్కువ ధరకి అమ్ముతున్నారని ఒప్పుకొవడంతో వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ ఎస్సై భాస్కరా చారి,పోలిస్ సిబ్బంది విజయ్, సందీప్,శ్రావణ్,భరత్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రాముఖ్యత చాలా విలువైంది

- **జిల్లాలో విజయవంతమైన ఓటరు శో భా యా త్ర . . .**




**వనపర్తి విశాల భారతి:**అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు తన ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్లకు అవగాహన కల్పించేందుకు చేపడుతున్న స్వీప్ యాక్టివిటీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సబ్బండ వర్గాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, కవులు, కళాకారులతో వనపర్తి జిల్లాలో సాయంత్రం వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన మెగా ర్యాలీ అత్యంత విజయవంతంగా పూర్తి అయ్యింది. ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం, ప్రభుత్వ బాలుర పాటశాల మైదానం, ఇందిరా పార్కు ఇలా మూడు దిక్కుల నుండి వేలాదిగా తరలి వచ్చిన సబ్బండ వర్గాల ప్రజలు ప్లకార్డులు, మేము ఖచ్చితంగా ఓటు వేస్తాం అనే నినాదాలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందుకు గుమికూడారు. ఈ సందర్భంగా కలెక్టర్ ర్యాలీ నీ ఉద్దేశించి మాట్లాడుతూ మే 13వ తేదీన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఓటరు స్లీప్ ఇంటింటికీ వచ్చి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే సి.విజిల్ యాప్ లేదా 1950 టోల్ ఫ్రీ నెంబరు కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి మాట్లాడుతూ మే 13న జిల్లాలోని ప్రతి ఓటరు తన ఓటును నిర్భయంగా తనకు నచ్చిన అభ్యర్థికి వేయాలని కానీ ఖచ్చితంగా ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యం. నగేష్, స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర రెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, కవులు, కళాకారులు పా ల్గొ న్నా రు .



## బిజెపి, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నారాయణఖేడ్, విశాల భారతి** దోమకొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి కల్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ హాజరయ్యారు. దోమకొండ మండల కేంద్రం నుండి వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది షబ్బీర్ అలీ, సురేష్ శెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరినవారికి షబ్బీర్ అలీ , సురేష్ శెట్కార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారు.



## ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తాం

- **సురేష్ కుమార్ షట్కార్**

**నారాయణఖేడ్, విశాల భారతి** జహీరాబాద్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కర్ పాల్గొని 1 వార్డ్ నాగుల కాలని గడప గడపకు తిరుగు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ పతకాల గురించి వివరిస్తూ ఆగస్ట్ 15 కల రుణమాఫీ చేసి తీరుతామని, ఇందిరమ్మ పథకలు అమలు చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ అసెంబ్లీ ఇంఛార్జి చంద్రశేఖర్, ఉజ్వల్ రెడ్డి, తాన్విర్, హమ్మత్ రావు పటేల్,సాగర్ షేట్కర్,మాజీ జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి ,అశోక్ మాజీ ఎంపీటీసీ, నర్సింలు,పాల్గొన్నారు.




## ప్రతిభవంతులకు సినీ రంగా పురస్కారాలు

**హైదరాబాద్,విశాలభారతి:** వివిధ రంగాల్లో రాణిస్తున్న ప్రతిభావంతులైన వారికి సినీ రంగ పురస్కరాల కార్యక్రమం ఘనంగా జరిగింది. వంశీ తిరుమల బ్యాంకు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం రవీంద్ర భారతిలో ఉగాది కామధేను పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ హీరో సుమన్ హాజరై శోభన్ బాబు ఉగాది కామదేను పురస్కారాన్ని అఖిల భారతీయ శోభన్ బాబు సేవాసమితి ప్రధాన కార్యదర్శి సాయి కామరాజుకు అందించి సత్కరించి అభినందించారు. అనంతరం కామరాజు మాట్లాడుతూ పురస్కారాలు మరింత బాధ్యతను పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి నాందేడ్ అకోలా రోడ్డు గెజిటెడ్ నోటు చూపిస్తున్న గిరీజ షెట్కార్

**నారాయణఖేడ్, విశాల భారతి** నారాయణఖేడ్ కాంగ్రెస్ లీడర్, ఏఐసీసీ స్పోక్ పర్సన్ గిరీజ షెట్కార్ సోమవారం ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ సంగారెడ్డి, నాందేడ్, అకోలా నేషనల్ హైవే ఫోర్ లైన్ రోడ్డు మేము తెచ్చాం అంటే మేము తెచ్చామని బిజెపి, బిఆర్ఎస్ లీడర్లు జబ్బలు కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 2011 సంవత్సరంలోనే సురేష్ షెట్కార్ అప్పుడు ఎంపీగా పనిచేసినప్పుడే ఇందుకు సంబంధించిన గెజిట్ తెచ్చేలా కృషి చేసి, ఫోర్ లైన్ రోడ్డు వేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ సురేష్ షెట్కార్ భారీ విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి భూకబ్జాలని వెలుగులోకి తెచ్చి బాధితులకు న్యాయం చేసేలా చర్యలు చేపడతామన్నారు. రాజకీయాల్ని రాజకీయ కోణంలో చూడాలని వ్యక్తిగతబీజేపీ, బిఆర్ఎస్ వి దొంగ నాటకాలు వాళ్ళ భూకబ్జాలు తీస్తాం అని ఏఐసీసీ స్పోక్ పర్సన్ గిరీజ షెట్కార్ అన్నారు.



## బాలరాజు మృతి ఆసుపత్రి కార్మికోద్యమానికి తీరని లోటు

**వనపర్తి విశాల భారతి:**ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో దాదాపు 20 సంవత్సరాలుగా పారిశుద్ధ్య పేషంట్ కేర్ విభాగాల్లో పనిచేస్తూ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి,కాంట్రాక్టర్ ఆగడాలకు వ్యతిరేకంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జెండా కింద ఆసుపత్రి కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి రాజీలేని పోరాటాలు నడిపిన గంధం బాలరాజు మృతి ఆసుపత్రి కార్మిక వర్గ పోరాటాలకు తీరని లోటని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. పెరాలసిస్ అనారోగ్యంతో గత మూడు రోజులుగా హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాల్ రాజ్ సోమవారం గుండెపోటు రావడంతో ఐసీయూ చేర్చి వైద్యులు తీవ్ర ప్రయత్నాలు చేసిన చివరకు ఆసుపత్రులు తుది శ్వాస విడిచారు. గాంధీ ఆసుపత్రిలో ఉన్న గంధం బాలరాజు భౌతిక కాయానికి తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర నేతలు పి.సురేష్, ఎం.డి.యూసుఫ్, ఎం. నరసింహ తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్ రాజ్ నిరుపేద దళిత కుటుంబంలో జన్మించాడని అన్నారు. వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న తరుణంలోనే ఆసుపత్రి కార్మికులకు జరుగుతున్న శ్రమ దోపిడీపై కార్మిక వర్గ దృక్పథం అలవర్చుకొని ఏఐటీయూసీ జెండా పట్టి అనేక ఉద్యమాలలో తనదైన శైలిలో ముఖ్య పాత్ర నిర్వహించాడని కొనియాడారు.

## మాదకద్రవ్యాల నియంత్రణపై సమీక్ష




**వనపర్తి విశాల భారతి:**లైన్ డిపార్ట్మెంట్ లు అన్ని సమన్వయంతో పని చేస్తూ వనపర్తి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దుదామని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ సూచించారు. సోమవారం మధ్యాహ్నం ఐ .డి. ఒ.సి. లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న నియంత్రణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయాల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల జరిగే అనర్థాల పై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ గంజాయి సాగు జరుగకుండా వ్యవసాయ విస్తీర్ణాధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, ఆర్డీఓ పద్మావతి, వైద్య అధికారి జయచంద్ర మోహన్, విద్యా శాఖ తరపున విజయలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## బిజెపికి మద్దతు ప్రకటించిన కుందారం గణేష్

- **బీసీ కుల సంఘాల మద్దతు బిజెపి కే..**
- **గెలుపే లక్ష్యంగా నియోజకవర్గాలకు జేఏసీ ఇన్చార్జిలు.**
- **బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి.**

**హైదరాబాద్,విశాలభారతి:** పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని బీసీ లోని 17 కులాలకు ప్రధాని నరేంద్ర మోడీ వర్తింప చేశారని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికే మా మద్దతు ఉంటుందని తెలంగాణ బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి స్పష్టం చేశారు. ఈ పథకం కింద నైపుణ్య శిక్షణతో పాటు స్వయం ఉపాధికి కేంద్రం తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తుందని తెలిపారు. సోమవారం మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను బీసీ కుల సంఘాల ప్రతినిధులతో కుందారం గణేష్ చారి కలిసి మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో పరిపాలించిన గత పాలకులు విశ్వకర్మలను పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. విశ్వకర్మ జాతిని కీర్తిని కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించారని కొనియాడారు. అంతేకాకుండా విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలని అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. విశ్వకర్మ ఔనిత్యాన్ని నిలబెట్టిన బీజేపీకి మద్దతుగా నిలుస్తామని తెలిపారు. దీనిలో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో జేఏసీ తరఫున ఇన్చార్జిలను నియమించినట్లు చెప్పారు. బీసీ కుల సంఘాలను అన్నిటిని కలుపుకొని ఈటెల రాజేందర్ ను గెలిపించుకొని విశ్వకర్మల అభివృద్ధికి పాటుపడిన ప్రధాని నరేంద్ర మోడీకి బహుమతిగా పంపుతామని తెలిపారు. కలిసిన వారిలో జేఏసీ ప్రతినిధులు శంకరా చారి, శ్రీనివాస్ చారి, బ్రహ్మాచారి, కృష్ణమాచారి, జగన్నాథం, రామలింగా చారి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారంలో చంద్రశేఖర్ రెడ్డి, నగేష్ శెట్కార్

**నారాయణఖేడ్, విశాల భారతి** ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తడ్కాల్ & ఘన్ పూర్ గ్రామలలో ప్రచారం ప్రారంభం చెసి ప్రజలను ఉద్దేశించి చంద్రశేఖర్ రెడ్డి, నగేష్ శెట్కార్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామని నారాయణఖేడ్లో జోడు ఎద్దులాగా డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ఉంటారని వారు తెలిపారు. అభివృద్ధికి ఓటు వేసి నారాయణఖేడ్ ను అభివృద్ధికి బాటలు వేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ కుమార్ షట్కార్ గ్రామం మండలం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ పద్మావతి పై మాట్లాడిన తీరు సరికాదు

**నడిగూడెం, విశాలభారతి:** మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి పై మాట్లాడిన తీరు సరికాదని జగదీశ్ రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకట్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల పక్కనపెట్టి కాలేశ్వరం ముసుగులో ఎన్నో వందల వేలుకోట్ల అక్రమ సంపాదన సంపాదించి గురువింద సామెత లాగా ఎంపీ ఎలక్షన్స్ లో వచ్చి మాట్లాడుతుంటే నలుగురు నవ్వుతున్నారని తెలిపారు. 150 రోజుల పాలనలో ఈ నియోజకవర్గంలో ఈ మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఆర్ అండ్ బి రోడ్లు డబల్ రోడ్లు డెవలప్మెంట్ విషయంలో వందల కోట్ల రూపాయలు మంజూరు చేసి కోదాడ నియోజకవర్గం ను డెవలప్మెంట్ చేయడానికి గౌరవ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తమ్ సహకారంతో నియోజకవర్గాన్ని అని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్న వారి పై అవాకులు,చిరాకులు పేలుతు ఉంటే జనం చూస్తూ ఊరుకోరన్నారు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మండలం నుంచి 5000 మెజార్టీతో నియోజకవర్గ వ్యాప్తంగా 60 వేల ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని తన్ని తరిమేయడం జరిగిందన్నారు. నీకు స్థాయిలో మెజార్టీ వచ్చిందో ఆలోచించుకోవాలన్నారు పదేళ్ల మంత్రిగా ఉండి మండలానికి నియోజకవర్గానికి నువ్వు చేసింది ఏమీ లేదన్నారు.ఈ మండలానికి నువ్వు ఎన్నిసార్లు వచ్చావో తెలుసన్నారు. అందుకే గత ఎన్నికల్లో కర్రు కాల్చి వార్త పెట్టారని రేపు జరగబోయే ఎంపీ ఎలక్షన్లో మా అభ్యర్థికి వచ్చే మెజార్టీని చూసి నీకు మతిభ్రమించడం ఖాయమన్నారు.





# ప్రజల పార్టీ బీఆర్ఎస్ కి పట్టం కట్టండి

- బలహీనవర్గాల నేతను ఆదరించండి
- భువనగిరిలో క్యామ మల్లేష్ ను అధిక మెజారిటీతో గెలిపించండి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ప్రజలకు అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల రాష్ట్రంలో వ్యతిరేకత వెల్లువెత్తుతోందని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధిక సీట్లు గెలవడం ఖాయమని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం తుర్కయంజాల్ లో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేష్, అ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ, రోడ్డు షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిషన్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. బలహీనవర్గాలు, రైతులు, గ్రామీణ ప్రజల ప్రతినిధిగా బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ తిరుగులేని విజయం సాధించబోతున్నారని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలవబోయే మొదటి సీటు భువనగిరే అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల వ్యవధిలోనే విపరీతమైన ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికి ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మరోసారి ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ చేస్తున్న కుటిల యత్నాలను ప్రజలు గమనించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన మంచి పనులనూ కొనసాగించలేని దుస్థితిలో కాంగ్రెస్ ఉందని విమర్శించారు. భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని, తనకి ఓటేసి గెలిపిస్తే ప్రజా సేవలో ముందు ఉంటానని అన్నారు. మోసపూరిత హామీలిచ్చి, అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి ఎన్నికలప్పుడే దేవుళ్లు గుర్తుకు వస్తారని, మతం పేరుతో రాజకీయాలు చేసే అలాంటి పార్టీలను ప్రజలు నమ్మొద్దన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 12 నుంచి 14సీట్లు గెలవబోతున్నామని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పు మరోసారి చేయొద్దని, కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కందాడ లక్ష్మారెడ్డి, సామ సంజీవ రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, కాకుమాను చిన్నయ్య, సత్తు వెంకట రమణా రెడ్డి, చెవుల దశరథ, మేతరి అంజయ్య, మేతరి అశోక్, ఏనుగు ఆనంద్ రెడ్డి, రమావత్ కళ్యాణ్ నాయక్, కొంద్రు మల్లేష్, కొంద్రు శ్రీనివాస్, తాళ్లపల్లి మోహన్ గుప్తా, బొక్క గౌతమ్ రెడ్డి, గుండ్ల రాజిరెడ్డి, నిట్టు జగదీశ్, జెర్కోని రాజు, వట్నాల ధనుంజయ గౌడ్, బహుదూర్ నాయక్, బొడ్డు శ్రీనివాస్, తావుల శ్రీనాథ్, రాయబండి శ్రీకాంత్ చారి, గౌని వినోద్ గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాతను దర్శించుకున్న ఝాన్సీ రెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:** పెద్ద తండా గ్రామంలో దుర్గామాత పండుగకు హాజరై దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి. దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ రసూల్, నాయకులు పాండు కృష్ణ,దవేరా అనిల్,ఓడపెల్లి రవి,రవీందర్ రెడ్డి,రెడ్డి రాజుల రమేష్,రెడ్డిరాజుల యాకన్న,గనుపాక నాగరాజు, పెద్ద తండా గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్, రాజేందర్, హచ, నర్సింహా, భాస్కర్, ప్రవీణ్, తరుణ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గనుపాక ప్రదీప్,రాజు, వెంకన్న,సాత్విక్ తదితరులున్నారు.

## ఒకేసారి ఐదు ఉద్యోగాలకు ఎంపికైన భరత్

- కూలి పనులు చేస్తూ చదివించిన తల్లి తండ్రులు



**దేవరుప్పుల, విశాలభారతి:** కడవెండి గ్రామంలో ఒక యువకుడు సాధించిన ఘనత ఒక వైపు పేదరికం, మరో వైపు విమర్శలు అయినా ఎక్కడా కుంగిపోలేదు. తల్లిదండ్రుల పేదరికం నుండి విముక్తి చేయాలని కలలను సాకారం చేయాలకున్నాడు. దాని కోసం ఏడేళ్లు నిర్విరామంగా శ్రమించాడు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అన్పించాడు. విమర్శించిన వారి చేతనే శభాష్ అనిపించుకున్నాడు. కృషి, పట్టుదల ఉంటే ఎదైనా సాధించవచ్చని నిరూపిస్తున్న భాషిపాక భరత్ సక్సెస్ స్టోరీ ఇది. ఒక ప్రభుత్వ ఉద్యోగమే గగనమైన ఈ రోజుల్లో ఐదు ఉద్యోగాలు ఒకేసారి సాధించాడు ఈ యువకుడు. సాధారణ వ్యవసాయ కూలి కుటుంబంలో పుట్టి కలలు సాకారం చేసుకోవాలంటే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. పట్టుదల, నిరంతర సాధనలతో వాటన్నింటిని అధిగమించి విజయం సాధించాడు ఈ ఔత్సాహికుడు. ఈ యువకుడి పేరు భాషిపాక భరత్ జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామంలోని వ్యవసాయ కూలీలు సుజాత రవి దంపతులకు జన్మించాడు. ఎస్ఎస్సి వరకు స్వంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనిభ్యసించిన భరత్ తరువాత వరంగల్ గవర్నమెంటు పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా, హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో బీ.ఈ సివిల్ ఇంజనీరింగ్, వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీలో ఎంటెక్ స్ట్రక్చరల్ అండ్ కన్స్ట్రక్షన్ ఇంజినీరింగ్ తో పాటు, అంబేద్కర్ ఓపెన్ యూనవర్సిటీ నుండి బ్యాచిలర్స్ ఇన్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ కూడా పూర్తి చేశాడు. తాము పడుతున్న కష్టం నువ్వు పడకూడదని బాగా చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని తల్లిదండ్రులు సూచించారు. వారి కలను సాకారం చేయాలని హైదరాబాద్ వెళ్లి పోటీ పరీక్షలకు ఏడేళ్లు సన్నద్ధం అయ్యాడు. కొన్నిపోటీ పరీక్షలలో ఒకటి, రెండు మార్కుల తేడాతో ఉద్యోగాలు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయని అంటున్నాడు. ఆ సమయంలో చాలా మంది నీ వల్ల కాదని విమర్శించారు. అయినా లక్ష్యంపైనే దృష్టి సారించి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్, బిల్డింగ్ ఓవర్సీర్, అసిస్టెంట్ ఇంజనీర్, గ్రూప్ 4,కేంద్ర ప్రభుత్వంలోని హోమ్ మంత్రిత్వ శాఖలో లెవెల్ 3 ఉద్యోగం మొత్తం ఐదు ఉద్యోగాలు సాధించి విజయ కేతనం ఎగరేశాడు. టీఎస్పీఎస్సీ ఇటీవల ప్రకటించిన జిఆర్ఎల్ (జనరల్ ర్యాంకింగ్ లిస్ట్) ప్రకారం 5 ఉద్యోగాలు వస్తున్నాయి అని నిర్ధారించుకున్న భరత్, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలోని హోమ్ మంత్రిత్వ శాఖలో విధులు నిర్వహిస్తూ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నియామక పత్రం కోసం ఎదురు చూస్తున్నాడు .ఇన్నాళ్లు పడిన కష్టానికి ఫలితం దక్కిందని, ఇన్నాళ్లు విమర్శకులు చేసిన వారే ఇవాళ శభాష్ అంటున్నారని తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు.




## నిర్దేశించిన ప్రాంతంలో వెబ్ కెమెరాలు అమార్చాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి:** లోక్ సభా ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు అమర్చాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్సు హాల్ లో నోడల్ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో యస్.పి. రాహుల్ హెగ్డే, ఆదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థుల ఉప సంహరణ అనంతరం పోటీ లో నిలబడే అభ్యర్థుల ఖరారు కానుండడంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను మరింత పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సువిద పర్మిషన్లు వెంటనే ఇవ్వాలని అలాగే అభ్యర్థులు కొన్ని వాహనాల పర్మిషన్లతో మరికొన్ని వాహనాలు ప్రచారం చేస్తే అట్టి వాహనాలు గుర్తించి కేసులు నమోదు చేయాలని తెలిపారు. దినపత్రికలు, సోషల్ మీడియా లలో వచ్చే వార్తలు, ప్రకటనలు గుర్తించి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. నియోజక వర్గాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల సిబ్బందితో తరుచుగా మౌలిక వసతుల కల్పనపై సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. అదేవిదంగా విలేజ్ పోలీస్ వాలంటరీలు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు సహాయ సహకారాలు అందించాలని, వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో చల్లటి త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ అలాగే మెడికల్ శిబిరాలు ఉండాలని సూచించారు. వెబ్ క్యాస్టింగ్ నిర్దేశించిన ప్రాంతాలలో ఉండాలని అలాగే క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్ లలో ఉండాలని తెలిపారు. నల్గొండ, భువనగిరి లలో రెండేసి ఈవీఎంఎస్ వినియోగంలో ఉన్నందున బి.యు లను మల్టిపుల్ ర్యాండమైజేషన్ చేపట్టాలని సూచించారు. క్రిటికల్ ప్రాంతాలలో పోలీసు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎం.ఎల్.సి. ఎన్నికల నోటిఫికేషన్ మే 2 న విడుదలతో నామినేషన్ల స్వీకరణ 9న, 27 న పోలింగ్ , జూన్ 5న కౌంటింగ్ ఉంటుందని ఈ సందర్బంగా కలెక్టర్ తెలిపారు. తదుపరి యస్.పి. రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పోలీస్, సెక్టార్ అధికారులు కేంద్రాలను ముందుగా పరిశీలన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర రావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, ఆర్.డి.ఓ వేణు మాధవ్, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, సి.పి.ఓ కిషన్, డి.ఎఫ్.ఓ రూపెందర్ సింగ్, డి.ఈ. ఓ అశోక్, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేద మహిళలకు రూ.1లక్ష ఆర్థిక సహాయం కల్పిస్తాం

- ముత్యాల సునీల్ కుమార్

**బాల్కొండ, విశాలభారతి:** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పేద మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆయన నియోజకవర్గంలోని తడపాకల్, బట్టాపూర్, తొర్తి,బడా భీంగల్,చేంగల్, సుంకేట్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఐదు గ్యారంటీలను అమలుపరచామని అన్నారు. ఆగస్టు 15లోపు ఏకకాలంలో రూ .2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదివరకే ప్రకటించారని తెలిపారు. అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి వరి పంటకు ప్రతి క్వింటాలకు రూ.500 బోనస్ ఇస్తామని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీని రూ. 400లకు పెంచి, కూలీలకు గతంలో ఉపాధి హామీ పథకంలో ఉన్న అన్ని సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. గ్రామాలకు కావలసిన అభివృద్ధి పనులను చేస్తామని,ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బీజేపీని ఓడించండి

- ఎఐకె ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు




**సూర్యాపేట, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించండని ఎఐకె ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్రపుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సధస్సులో కోటేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి గత పది సంవత్సరాల కాలంలో ప్రజలు చెమటోర్చి సంపాదించిన డబ్బును జిఎస్టి పేరుతో, పన్నుల రూపం లో వచ్చిన సంపదను కొద్ది మంది పెట్టుబడుదారులకు కట్టబెడుతూ బడా పెట్టుబడిదారులకు వేలకోట్ల రూపాయలు బ్యాంకుల్లో అప్పులు రద్దు చేశారని ఆరోపించారు. ప్రభుత్వ సెక్టార్ కి సంబంధించిన సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని, ప్రైవేటీకరణ లో రిజర్వేషన్లు రద్దు అవుతాయని, కింది స్థాయి ప్రజలకు ఉద్యోగ అవకాశాల్లేకుండా పోతాయని అన్నారు. పార్లమెంట్ లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో బిజెపి ప్రభుత్వం ఉందని , మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతు పార్లమెంట్లో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని అన్నారు. స్వాతంత్ర సమరయోధులకు, ఇతర వ్యక్తులకు మతం రంగు పుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని తెలిపారు. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు పెరిగిపోయాయని కావున పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మందారి కుమార్, ఐ ఎఫ్టి యూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, అధ్యక్షులు కమల్ల నవీన్, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు పోటు లక్ష్మియ్య, బొడ్డు శంకర్, ఎసి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, నర్సింహా రావు, పిడి ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆహార వృధా నివారణ దినోత్సవం

**నేరేడుచర్ల, విశాలభారతి:** పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు మీ కుటుంబంలో నిర్వహించే శుభకార్యాలను ఫంక్షన్ హాల్ వద్ద కానీ ఇంటి వద్ద కానీ ,వివిధ కార్యక్రమాలు జరుపుకుంటున్న సందర్భంలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను వృధా చేయకుండా, నేరేడుచర్ల లయన్స్ క్లబ్ వారికి అట్టి ఆహార పదార్థాల సమాచారాన్ని తెలియపరచినట్లయితే లయన్స్ క్లబ్ వారు అట్టి ఆహార పదార్థాలను క్లబ్ వారు తమ సొంత ఖర్చులతో రవాణా చేసి అవసరమైన వారికి అందజేస్తామని తెలియజేశారు.

అనంతరం దీనికిసంబంధిత పోస్టర్ లను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు ఆధ్వర్యంలో పోస్టల్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు, గుండా సత్యనారాయణ, సభ్యులు ఎస్ కే యూసఫ్, ఎం వెంకట్ రెడ్డి, కోటేశ్వరరావు, చిలకరాజు శ్రీను, పి ప్రభాకర్,నటరాజ్, కొత్త లక్ష్మణ్ దితరులు పాల్గొన్నారు.



## యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

- బిజెపి యువ నాయకుడు సందీప్

**కల్వకుర్తి విశాల భారతి** యువత చదువును నిర్లక్ష్యం చేయకుండా.. క్రీడల పట్ల కూడా ఆసక్తి చూపాలని ఊరుకొండ మండలం బిజెపి యువ నాయకుడు సందీప్ కుమార్ అన్నారు. ఊర్కొండ మండల కేంద్రంలో గత మూడు రోజుల నుండి ఊర్కొండ ప్రీమియర్ లీగ్ సిసన్ 3 క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. టోర్నమెంట్ లో విజయం సాధించిన వీ ఎస్ ఆర్ టీమ్ కు సందీప్ కుమార్ ద్వితీయ బహుమతి రూ. 10,016 లు తో పాటు షీల్డ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో క్రీడలను ఒక భాగం చేసుకోవాలని అన్నారు. ఎలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికితీయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మేకల శ్రీనివాసులు, అభిషేక్, వంగా సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతగా కలిసి మతోన్మాద శక్తి బీజేపీని ఓడించాలి



**వనపర్తి విశాల భారతి::** సిపిఎం నాగర్ కర్నూల్ పార్లమెంట్ కార్యకర్తల సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఆహ్వానం మేరకు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణా రావు, కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ అభ్యర్థి మల్లు రవి, ఎమ్మెల్యే మెగా రెడ్డి, హాజరై వారు మాట్లాడుతూ.. ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి సిపిఎం ఈ పార్లమెంట్ పరిధిలో మద్దతు ఇవ్వడం మంచి పరిణామం అని కలిసికట్టుగా బిజెపి మత ఉన్మాద చర్యలపై, ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా కార్పొరేటర్లకు దోచిపెడుతున్న వారిని ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, వీరికి పరోక్షంగా మద్దతిస్తున్న వారిని కూడా ఓడించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, జాన్ వెస్లీ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, జిల్లా కార్యదర్శి జబ్బర్, రాష్ట్ర నాయకులు రమణ, నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి పర్వతాలు, గద్వాల జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, పార్లమెంట్ పరిధిలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మే నెల 24 నుండి మెగా ఈవెంట్

**సూర్యాపేట, విశాలభారతి:** తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఏ) ఆధ్వర్యంలో మే 24 నుండి 26 వరకు మూడు రోజులపాటు అమెరికాలో నిర్వహించే మెగా ఈవెంట్ కు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిని తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. ఈ మేరకు హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఏ) అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి తో పాటు ప్రతినిధుల బృందం నవీన్ రెడ్డి, జ్యోతి రెడ్డి, భాస్కర్ రెడ్డి ఆహ్వానం అందించి మెగా ఈవెంట్ కు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గట్టు శ్రీనివాస్, దరావత్ వెంకన్న నాయక్, వీరేంద్ర సిన్హా, రామ్మోహన్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ లో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

■ శ్రీ గణేష్

**విశాలభారతి,కంటోన్మెంట్ :** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డ్ 3 లో మడ్ ఫోర్ట్ డబల్ బెడ్ రూమ్,ఖర్జాన బస్తీ,అంబేద్కర్ నగర్ బస్తీ లలో గడప గడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించి ప్రజలను చైతన్యం చేశారు.కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ మాట్లాడుతూ.. బస్తీ వాసులు పలు సమస్యలు అయన దృష్టికి తీసుకు వచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యం వలనే కంటోన్మెంట్ అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. బస్తీలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని మండిపడ్డారు. నాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి నియోజవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్థానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే కంటోన్మెంట్ బై ఎలక్షన్,పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా,మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు,మహిళా నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

■ నివేదిత

**విశాలభారతి,కంటోన్మెంట్ :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 5వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారానికి జన భారీ ఎత్తున తరలివచ్చారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత క్యాంపెయిన్ కు జనమంతా బ్రహ్మ రథం పలికారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత... పలు బస్తీలు, కాలనీల్లో పర్యటించారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని డ్రామాడినా గెలిచేది బీఆర్ఎస్సేనని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. కంటోన్మెంట్ లో ప్రజా స్పందన చూస్తుంటే నివేదితకు భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.
ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న 5వ వార్డులోని ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. నేడు కాంగ్రెస్ పాలనలో పథకాలు అందటం లేదని గుర్తుచేశారు. సాయన్న సేవలకు గుర్తుగా తనకు ఒక్క అవకాశమివ్వాలని కోరారు. ప్రజాసేవలో అనునిత్యం అందుబాటులో ఉంటానని, సాయన్న పేరు నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారు. ఈ ఉప ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించి కంటోన్మెట్ గడ్డ బీఆర్ఎస్ అడ్డా అని చాటిచెప్పాలని ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత అందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు కిరణ్, సీనియర్ నాయకులు రావుల సతీశ్, యాదగిరి, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

**నూతనకల్, విశాలభారతి:** వచ్చే పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో సునీత సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకుని అన్ని విధాల సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ లావణ్య పంచాయతీ కార్యదర్శి శర్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

■ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు.

**కూకట్ పల్లి విశాలభారతి:** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని 121కూకట్ పల్లి డివిజన్ లోని ప్రగతీ నగర్ లలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆదేశానుసారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ప్రగతీ నగర్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల విష్ణు, శ్రీరాములు వెంకటేష్, శంకర్రావు, శ్రీనివాస్ ముదిరాజ్, రఘు గౌడ్, బాలరాజు, నాగేందర్, వాణి, బ్రహ్మం, త్రిమూర్తులు మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు



# లాడ్జిలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్ఐ

■ పట్టణ ఎస్సై రంజిత్ రెడ్డి

**కోదాడ, విశాలభారతి:** పట్టణంలోని పలు లాడ్జిలను పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రాత్రి వేళలో లాడ్జిలో బస చేసే వ్యక్తుల వివరాలను పరిశీలించి కొత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలు ఆరా తీశారు. లాడ్జిలో బస చేసే వ్యక్తుల ఆధార్ కార్డులు ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ ను నిర్వహించాలని లాడ్జి నిర్వాహకులకు సూచించారు. అనుమానిత వ్యక్తులు, అపరిచిత వ్యక్తులు వచ్చినప్పుడు లాడ్జిలో బస చేసిన సమయంలో పోలీసులకు తప్పక సమాచారం అందించాలన్నారు. చట్ట విరుద్ధంగా ఎవరికి గదులు ఇవ్వరాదని లాడ్జి పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లాడ్జిల్లో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు తావిచ్చిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఎస్ఐ పులి వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలను ఇబ్బందులు పెడితే చట్టపరమైన చర్యలు

■ ఎన్నికల వేల తగాదాలు పెట్టుకోవద్దు
■ జిల్లా ఎస్పీ రాహూల్ హెగ్డే

**సూర్యాపేట, విశాలభారతి:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రాహూల్ హెగ్డే ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 8 పిర్యాదులు రాగా వివిధ సమస్యల పై బాధితుల నుండి వచ్చిన అర్జిలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలని , చట్టఉల్లంగణ చర్యలకు పాల్పడినా , ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవ్వరూ కూడా గొడవలు పెట్టుకోవద్దని , గ్రామాల్లో అసత్య సమాచారం ప్రచారం చేయవద్దని , సోషల్ మీడియా నందు అనుచిత వాక్యలు చేయవద్దు అన్నారు. ఎస్పి వెంట అదనపు ఎస్పీ నాగేశ్వర రావు ఉన్నారు.



# హక్కుల సాధనకై ఉద్యమించాలి

■ మే డే ప్రచార పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు

**మణుగూరు, విశాలభారతి :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా మరియు 12 గంటల పని విధానాలు, జీతాల తగ్గింపు, నాలుగు లేబర్ కోడ్ లను నిరసిస్తూ కార్మిక వర్గం 138వ మే డే జరుపుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరావు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, సోమవారం ఉదయం కూన వరం రైల్వే గేట్ ఐ ఎఫ్ టియు అనుబంధ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం అడ్డా వద్ద మేడే ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి సమస్యల సుడిగుండంలో కాంట్రాక్ట్ కార్మికులు జీవనాన్ని కొనసాగిస్తుంటే వారి వెతలు గుర్తించి వేతనాలు పెంచాల్సిన మోడీ ప్రభుత్వం పని గంటల పెంచి వేతనాలు తగ్గించి కార్పొరేట్ కంపెనీలకు కట్టు బానిసలు మార్చే నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు తీవ్ర కుట్రలు చేస్తున్నారని, ప్రజల చూపు ఏమార్చేందుకు మతోన్మాదాన్ని ఆయుధంగా తీసుకొని ఐక్యంగా ఉన్న భారతీయుల నడుమ మత వైశాల్యాలు సృష్టిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, హైదరాబాదులో ప్రముఖ కవుల సదస్సు సమూహ పై ఫాసిస్టు మూకల దాడిని ఆయన ఖండించారు,మేడే స్ఫూర్తితో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల హై పవర్ కమిటీ వేతనాల అమలు హక్కుల సాధనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు, మే డే రోజున ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నిర్వహించే జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్, సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు కుంటా గురుమూర్తి, ఎం నాగేశ్వరరావు, ఉప్పల శివరామకృష్ణ, కే నాగేశ్వరరావు, ఐ గోపి, కే నాగరాజు, కే శ్రీనివాస్, ఎస్.కె రజబ్ అలీ, ఎం సమ్మయ్య, ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నర్సయ్య గౌడ్ పర్యటన విజయవంతం చేయాలి



**నూతనకల్, విశాల భారతి:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రానికి బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పర్యటన విజయవంతం చేయాలని బిజెపి పార్టీ మండల నాయకులు మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు .సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ దేశంలో మూడవసారి కాషాయం జెండా ఎగరడం ఖాయమని అన్నారు. భువనగిరి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి బిజెపి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవి రెడ్డి వెంకట్ రెడ్డి, మధు, వెంకన్న, శ్రీను ,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు



# నాలుగు నెలల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశాం

■ ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేస్తాం....

**బాల్కొండ,విశాలభారతి:** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలి రూ.400 కల్పిస్తామని జగిత్యాల మాజీ జెడ్పిటిసి శోభారాణి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె భీమ్‌గల్ మండలంలోని గోన్ గొప్పుల,సికింద్రపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీ పనిచేస్తున్న వారి దగ్గరకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే మన బతుకులు మారుతాయి అనుకుంటే కేవలం నలుగురి బతుకులు మాత్రమే మారాయని,అందుకే రాష్ట్ర ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశామని, రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిని కూడా పూర్తి చేస్తామని చెప్పారు. రైతులకు ఆగస్టు 15లోపు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని అన్నారు. వర్షాకాలం పంటకు వడ్లకు అదనంగా 500 బోనస్ ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ చెరుకుపల్లి నరసింహ రెడ్డి,బాల్కొండ నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు నాగేంద్ర,జిల్లా ప్రధాన కార్యదర్శి బొజా గౌడ్,చరణ్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,వాక మహేష్, లింబాద్రి,శేఖర్,చిన్నారెడ్డి,నితీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పిప్రి నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామానికి చెందిన విడీసీ అధ్యక్షుడు గురిజికింది రంజిత్,మాజీ అధ్యక్షుడు రౌతు యాదగిరి,రౌతు భూమన్న,తండా లింబన్న, తాండ దేవేందర్,తాంసరాజు,నవీన్,జంగం పురుషోత్తం,రౌతు శ్రీకాంత్, నాలకంటి దుర్గా,జంగం జలంధర్ మరో 20 మంది బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఓటు దేశ చరిత్రనే మార్చేస్తుంది

■ సిఆర్పిఎఫ్ డీఎస్పీ వృషాలిని,సీఐ కారుణాకర్

**పినపాక, విశాలభారతి :** ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకోవాలని సిఆర్పిఎఫ్ డీఎస్పీ వృషాలిని అన్నారు. సోమవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్డు నుండి పంచాయతీ కార్యాలయం వరకు, పంచాయతీ కార్యాలయం నుండి ఎస్సీ కాలనీ మీదుగా టీఎస్ఎస్పీ, సిఆర్పిఎఫ్, స్థానిక పోలీస్ బలగాలతో సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. అసాంఘిక శక్తులకు తావు ఇవ్వకుండా ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకొని నచ్చిన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలియజేశారు. ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ కవాతు కార్యక్రమంలో ఎస్సై వెంకటప్పయ్య, కరకగూడెం ఎస్సై రాజేందర్, మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు, హెడ్ కానిస్టేబుల్ దిలీప్, కానిస్టేబుల్ శ్రీను, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సీఎంకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు

■ మానుకోట లో కారే గెలవాలని కోరుకుంటున్నా ప్రజలు




**మరిపెడ, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కెసిఆర్ వర్ధన్నపేట నుండి ఖమ్మం రోడ్ షో గా వెళ్తున్న క్రమంలో మరిపెడ మండలంలోని నియోజకవర్గం బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. మాజీ సీఎం చూడడానికి అనేక మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు కార్గిల్ సెంటర్ నుండి మహబూబాద్ క్రాస్ రోడ్ వరకు రోడ్డు పొడవుగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిలబడి మాజీ సీఎం కు అభివాదం చేశారు.

# నియోజకవర్గంలో తగ్గిన బిజెపి గ్రాఫ్

■ సరైన నాయకుడు లేక బలహీనమవుతున్న నాయకత్వం
■ సామాన్యుడికి దరిచేరని నరేంద్ర మోడీ పథకాలు

**మణుగూరు, విశాలభారతి :** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పరిస్థితి ఎలా ఉన్నా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో సరైన నాయకత్వం లేక ఈ పార్టీ చతికిలబడిపోయింది, ఇక బిజెపి పార్టీ కనుమరుగవుతుందని, గ్రాఫ్ తగ్గుతుందని ప్రచారం జరుగుతోంది.
పినపాక నియోజకవర్గం లో బిజెపి నాయకత్వం వహిస్తున్న కొంతమంది నాయకులు ఎవరికి వారే నియంత పాలన కొనసాగిస్తూ కొత్త వారికి అవకాశం ఇవ్వకుండా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహారాలు నడుపుతున్నారని సమాచారం. గత ఎన్నికల్లో బిజెపి పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి పినపాక నియోజకవర్గం ప్రజలకు అసలు ఆయన ఎవరో కూడా తెలియదు, ఆ అభ్యర్థికి కేవలం వందల సంఖ్యలోనే ఓట్లు పోలవటం ఆశ్చర్యానికి గురి చేసింది. జిల్లాలో కొంతమంది నాయకులు బిజెపి పార్టీలో నేను అది, నేను ఇది అని చెప్పుకునే యువకులు కూడా పార్టీకి బలాన్ని చేకూర్చలేకపోతున్నారు. పక్క రాష్ట్రమైన ఛత్తీస్గడ్ నుంచి బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులను ప్రచారంలో భాగస్వామ్యం చేసుకున్న కూడా నియోజకవర్గ ప్రజల్లో ఎలాంటి మార్పు కనిపించలేదు. ఇలా జిల్లాలో ఈ పార్టీ చతికిల పడిందని, జిల్లాలో నియోజకవర్గంలో బిజెపి గ్రాఫ్ పూర్తిగా పడిపోయిందని, ఈ పార్టీ కనుమరుగైపోతుందని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు.




# గీతంకు క్యాన్సర్ పరిశోధనా ప్రాజెక్టు

**పటాన్ చెరు,విశాలభారతి:** 'రేడియోథెరపీ రెసిస్టెంట్ ట్రస్ట్ క్యాన్సర్ స్టెమ్ సెల్స్ ఫెరిటినో ఫాగి, ఐరన్ మెటబాలిజం యొక్క శక్తివంతమైన నియంత్రణలను లక్ష్యంగా చేసుకునే' పరిశోధనా ప్రాజెక్టును గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికికేటాయించినట్టు ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భారత ప్రభుత్వం, అణుశక్తి విభాగం (డీఏఈ)లోని బోర్డ్ ఆఫ్ రీసెర్చ్ ఇన్ న్యూక్లియర్ సెన్సెస్ (బీఆర్ఎన్ఎస్) దీనికోసం రూ.33 లక్షలను మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ సెర్చ్, బెఫ్ట్ సెన్సెస్ (బయోకెమిస్ట్రీ) విభాగంలోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శాంతి అ పాంద్రంగి ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకురాలిగా (సీఐ) పనిచేస్తారన్నారు. అదే నిభాగంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ కుమార మంథారి సహ పరిశోధకుడిగా (కోపీఐ)గా వ్యవహరిస్తారని తెలిపారు. రొమ్ము క్యాన్సర్ చికిత్సలో సవాళ్లను ఎదుర్కోవడం లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో వారు. పరిశోధించనున్నారని, దానికోసం ప్రభుత్వం నుంచి నిధులు సాధించిన డాక్టర్ శాంతి అత, డాక్టర్ రామ్ కుమార్లను వీసీ అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# మే 8న ఇస్నాపూర్ లో కేసీఆర్ రోడ్ షో

- **భారీ సంఖ్యలో జన సమీకరణ**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:** లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మెదక్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా మే 8వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో జరగనుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు రోడ్ షోకు హాజరు కాబోతున్నట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ జన సమీకరణ చేయనున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి పనులను చూపెడుతూ ప్రజల ముందుకు వెళుతున్నామని, ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. మెదక్ గడ్డ బిఆర్ఎస్ పార్టీ అడ్డ అని, రికార్డు మెజార్టీతో వెంకట్రామిరెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు. ఇదిలా ఉండగా.. కెసిఆర్ రోడ్ షో జరగనున్న ఇస్నాపూర్ చౌరస్తాను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యక్రమ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ ఎంపీపీ దేవానందం, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ గుప్త, మెరాజ్ ఖాన్, సందీప్, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, అబేద్, తులసి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మిరియాల రాఘవ రావు కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి .

# కాంగ్రెస్ గూటికి చేరిన మిరియాల రాఘవరావు

- **పార్టి కండువా కప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, ఆయన తనయుడు మిరియాల ప్రీతం,ముఖ్య నాయకులు,కార్యకర్తలతో కలిసి సోమవారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ మేరకు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ల ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పి వారిని కాంగ్రెస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు సీఎం రేవంత్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుడిలా కష్టపడి పని చేసి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఇంద్ర నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి కోసం ఇంటింటి ప్రచారం

- **టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గం పార్లమెంటు ఎన్నికల్లో బాగంగా బాలానగర్ డివిజన్ లోని చిత్తారమ్మ బస్తీ, కోమటి బస్తీ లలో డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల డోర్ టూ డోర్ పాదయాత్ర ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మల్కాజిగిరి అభివృద్ధి కోసం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.





# జిన్నారం...జనసంద్రం

- **జన జాతర సభకు జనమే జనం**
- **మార్మోగిన జై కాంగ్రెస్ నినాదం**
- **ఎంపీ అభ్యర్థి 'నీలం'కు మద్దతుగా ప్రచారం**
- **పాల్గొన్న కాంగ్రెస్ నేతలు నిర్మల జగ్గారెడ్డి, కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు,విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన జాతర బహిరంగ సభ నిర్వహించారు. పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలు భారీగా తరలివచ్చారు. దీంతో జిన్నారం మండల కేంద్రం జనసంద్రంగా మారింది. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ నినాదాలు మార్మోగాయి.. డిసిసి అధ్యక్షురాలు నిర్మల జయప్రకాష్ రెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ శ్యామ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజెపి మాయమాటలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి నీలం మధుకు ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు.

**ఆశీర్వదించి గెలిపించండి.. అభివృద్ధి చేస్తా..**
**- ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**

పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపించి, స్వర్గీయ ఇందిరమ్మ కుటుంబానికి బహుమతి ఇవ్వాలని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ఆశీర్వదించి తనకు గెలిపించాలని ఈ ప్రాంతానికి అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. మెదక్ నుంచి ప్రాతినిధ్యం వహించిన స్వర్గీయ ఇందిరాగాంధీ ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకువచ్చి ఉపాధి కల్పించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నిస్తున్న బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు గత పదేళ్లుగా అధికారంలో ఉన్న ఆయా పార్టీలు ఏం చేశాయో చూపాలని ప్రశ్నించారు. తనను గెలిపిస్తే ఎంపీ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిధులను తీసుకువచ్చి ఈ మెదక్ గడ్డ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, ఎంపీపీ రవీందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ నరేష్, జానా బాయ్, సంతోష్, నారబోయిన శ్రీనివాస్ మండలంలోని వివిధ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పాలన అవినీతిమయం..**

గత పాలకులు అవినీతి, అక్రమార్జనకు పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే 300 కోట్ల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. ఇప్పుడు మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు అభ్యర్థిని వెంటబెట్టుకొని వస్తున్నాడని, ఒక్కసారి ఆలోచించి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.
**- పటాన్ చెరు ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్**



# ప్రశ్నించే గొంతుక రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం

- **కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**కూకట్ పల్లి,విశాలభారతి:** మూసాపేట సర్కిల్ ఫతే నగర్ డివిజన్ పరిధిలోని మాధవి నగర్ లో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ బలపరిచిన పార్లమెంటు మల్కాజ్గిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎంతో అభివృద్ధి చేశారని, రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే మల్కాజ్గిరిని మరింత అభివృద్ధి చేస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, రాజ్ కుమార్ జహీర్ భాయ్, సీనియర్ నాయకుడు కన్నయ్య, అశోక్, ఉమావతి గౌడ్, రహిమ కుమార్, బాలమణి తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా

# కాసాని జ్ఞానేశ్వర్ కే ఓటు వేద్దాం

- **గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయి**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబ పిలుపునిచ్చారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా స్థానిక నేతలు,కార్యకర్తలతో కలసి ప్రచారాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బిసి నేత ను బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారని ఆయన్ను గెలిపించే బాధ్యత ప్రతి బీసీపై ఉందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడినే ఎన్నుకోవాలని కోరారు. పార్లమెంట్ లో తెలంగాణ వాణి,బిసిల అభివృద్ధికి కోరకు పోరాడే నాయకుడే కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ఏరియా కమిటీ మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల చొరవతో విద్యుత్ సమస్య పరిష్కారం

- **కాలనీ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్ పల్లి విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోకవరం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నెంబర్ 17 సెంటర్ రోడ్డులో కరెంటు స్తంభం గత కొద్ది నెలలుగా లోడ్ ఎక్కువగా ఉండడంతో స్తంభం బెండుగా ఉండటంతో స్థానికులు, ప్రెసిడెంట్ కాంటెస్టడ్ అధ్యక్షుడు ఎ చిట్టిరెడ్డి శ్రీధర్ కి చెప్పడంతో ఈ విషయంపై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి మరియు కార్పొరేటర్ సత్యనారాయణకి తెలియజేయడంతో వారు సంబంధిత అధికారులకుపై విషయమై చెప్పడంతో అధికారులు కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్ ర్ల ఆదేశాల మేరకు శ్రీధర్ రెడ్డి దగ్గర ఉండి పనులు పరిశీలించారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి,



వెంకటేష్ చారి, సునీల్, శ్రీకాంత్, లత, భూలక్ష్మి మరియు ఇతరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి దళిత వికాస సమితి సంపూర్ణ మద్దతు

- **కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి,విశాలభారతి:** తెలంగాణ దళిత వికాస సమితి తన సంపూర్ణ మద్దతును కాంగ్రెస్ పార్టీకి ప్రకటించింది రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్ధార్థ ఇతర సభ్యులు సోమవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్పష్టం చేశారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను కలిసి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తమ మద్దతును సునీత మహేందర్ రెడ్డి కి ఇవ్వనున్నట్టు తెలియజేశారు. దళితులకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను గుర్తిస్తూ రూపొందించిన కరపత్రాన్ని సమితి సభ్యులతో కలిసి బండి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో దళితులకు ఏదైనా మేలు జరిగిందంటే కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ పార్టీ అన్నారు. దళితులకు పక్కా ఇండ్లు, భూముల పంపిణీ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపు వంటి ప్రయోజనాలన్నీ కాంగ్రెస్ హాయంలోనే జరిగాయని అన్నారు. పార్టీ ద్వారా పొందిన ప్రయోజనాలను గుర్తుంచుకుని మళ్లీ తమ మద్దతును కాంగ్రెస్ పార్టీకి ప్రకటించడం అభినందనీయం అన్నారు. సమితి అధ్యక్షుడు సిద్ధార్థ మాట్లాడుతూ దళితుల కోసం 12 అంశాలతో కూడిన డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు అన్నారు. ఇండ్లు లేని దళితులకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు, ఇంటి నిర్మాణానికి 6, ఆర్థిక సహాయం అసైన్డ్ భూముల పునరుద్ధరణ భూములపై యాజమాన్య హక్కు అంబేద్కర్ భాగంగా రూ. 12 లక్షల ఆర్థిక సహాయం జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధుల కేటాయింపు ఉంటే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ హయాంలోని దళితులకు దక్కాయన్నారు. జనాభా ప్రాతిపదిక ఏబిసిడిలు వర్గీకరించి ఎస్సీ ఉపకులాలన్నింటికీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే న్యాయం చేయగలదన్నారు. అందుకే తాము పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి. మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శంకర్, లక్ష్మి, పీటర్, మీసాల రవి, ప్రేమ్ కుమార్, ఉల్లాజి, తదితరులు పాల్గొన్నారు.





# దాతల సహకారంతో త్రాగునీరు యంత్రం ఏర్పాటు

**విశాలభారతి,కీసర:** వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని కీసర గుట్టలో భక్తుల కోసం త్రాగు నీటిని ఆలయ చైర్మన్ తటాకం నాగాలింగం శర్మ, ఆలయం ఓనరేందర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎండలు బాగా కొడుతున్న నేపథ్యంలో కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయనికి వచ్చే భక్తులకు దాహం తీర్చడం కోసం దాతల సహాయంతో ఈ త్రాగు నీరు యంత్రం ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే క్యూ లైన్ లో కూడా మంచి నీళ్ళ కుండాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.కీసర గుట్టపై ఎప్పుడు లేని విధంగా భక్తుల కోసం త్రాగడానికి మంచి నీరు ఏర్పాటు చేసినందుకు భక్తులు హర్షం వ్యక్తం చేశారు.కానీ క్యూ లైన్ లో మంచి నీళ్ళ కుండా పెట్టారు కానీ త్రాగడానికి గ్లాస్ పెట్టడం మరిచిపోయారు.త్రాగడానికి గ్లాస్ కూడా పెడితే బాగుంటుంది అని భక్తులు ఆలయ అధికారులను కోరుతున్నారు.

# దివ్యంగుల కేంద్రంలో అన్నదానం



**కోదాడ, విశాలభారతి:** పట్టణ పరిధిలోని అశోక్ నగర్ లో గల మానసిక దివ్యాంగుల కేంద్రంలో నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని వెంకటరెడ్డి దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండ్లి రోజు వేడుకలను దివ్యాంగులు అనాథ చిన్నారుల మధ్య నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని వారన్నారు. దివ్యాంగులు, అనాధలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని వారు కోరారు. ఈ సందర్భంగా 5000 రూపాయల నగదును నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అలుగుపల్లి మాధవరెడ్డి, నిర్వాహకులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
8
మంగళవారం, 30.04.2023 | హైదరాబాద్
vishalabharathi Telugu Daily



# పుష్ప 2 అంతా స్నేహమయమే

సినిమాలో వాణిజ్య హంగులు ఎన్ని ఉన్నా, కథలో ఎమోషన్స్ లేకపోతే జనం చూడరు. అంటే సినిమా విజయానికి కావాల్సిన ప్రధాన బలం ఎమోషన్స్ అనమాట. కథలోని ఎమోషన్ కట్టిపడేస్తే ఇక ఆ సినిమా విజయాన్ని ఎవరూ ఆపలేరు. ఉదాహరణకు 'పుష్ప'నే తీసుకుందాం. ఇందులో కావల్సినన్ని వాణిజ్యహంగులున్నాయి. కానీ జనం కనెక్టయింది ఎమోషన్స్‌కే. పుష్పరాజ్‌కీ, పుష్పరాజ్ తల్లికీ మధ్య ఉండే ఎమోషన్స్, 'పుష్ప' ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్, శ్రీవల్లికీ, పుష్పరాజ్‌కీ మధ్య నడిచే భావోద్వేగాలు.. ఇవి లేకుండా 'పుష్ప'ను చూడగలమా? అసలు 'పుష్ప' అంత హిట్ కావడానికి కారణం ఆ ఉద్వేగాలే. దర్శకుడు సుకుమార్‌కు ఈ విషయం బాగా తెలుసు. అందుకే 'పుష్ప 2'లో కూడా అద్భుతమైన భావోద్వేగాలు ఉండేలా కథ రాసుకున్నారు. 'పుష్ప'లో తల్లీకొడుకుల సెంటిమెంట్, పుష్ప, శ్రీవల్లీల లవ్‌ట్రాక్ హైలైట్ అయితే.. 'పుష్ప 2'లో ఫ్రెండ్‌షిప్ హైలైట్ కానుందట. పుష్పరాజ్, కేశవల స్నేహబంధంపై అద్భుతమైన ఎపిసోడ్స్ కుదిరాయని, వీరిద్దరి మధ్య సాలిడ్ ఎమోషన్స్ ఉంటాయని తెలుస్తున్నది. అల్లు అర్జున్ పెర్ఫార్మెన్స్ కూడా నెక్స్ట్ లెవల్లో ఉంటుందని సమాచారం. మరి ఈ ఏడాది ఆగస్ట్ 15న రానున్న 'పుష్ప 2' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి. మైత్రీమూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీప్రసాద్ స్వరాలందిస్తున్న విషయం తెలిసిందే.



# RC 16కి ఓ రేంజ్‌లో రెహమాన్ మ్యూజిక్..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. ఉప్పెన ఫేమ్ బుచ్చి బాబుతో చేస్తున్న సినిమాపై మంచి అంచానాలు ఉన్నాయి. రూరల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకి మ్యూజిక్ ఇస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రం గురించి ఓ సాలిడ్ అప్‌డేట్ తెలిసింది. ఇప్పటికే ఈ చిత్రానికి మూడు అద్భుతమైన ట్యూన్‌లను రెహమాన్ కంపోజ్ చేసినట్లు సమాచారం. ఇక రామ్ చరణ్ కెరీర్‌లోనే ఇది బెస్ట్ ఆల్బమ్ అవుతుందని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. ఇక RC 16లో కన్నడ స్టార్ హీరో శివ రాజ్‌కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ నిర్మించిన ఈ పాన్-ఇండియన్ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ సమర్పిస్తుంది.

# మే 31న "గం..గం..గణేశా"



"బేబి" వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందుకొస్తున్న సినిమా "గం..గం..గణేశా". ఈ సినిమాను హైలైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్ లో చేస్తున్న ఫస్ట్ యాక్షన్ మూవీ ఇది కావడం విశేషం. ఇవాళ ఈ సినిమా రిలీజ్ డేట్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేశారు మేకర్స్. మే 31న "గం..గం..గణేశా" సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. "గం..గం..గణేశా" రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. కొండ అంచున నిలబడి ఉన్న హీరో ఆనంద్ గన్ ఫైర్ చేసినప్పుడు ఆ గన్ నుంచి గులాబి రేకలు వస్తున్నట్లు పోస్టర్ డిజైన్ చేశారు. సరికొత్త కంటెంట్ తో ఈ సమ్మర్ లో అన్ని వర్గాల ఆడియెన్స్ ను "గం..గం..గణేశా" ఎంటర్ టైన్ చేయనుంది.

# తండ్రీకూతుళ్ల ముచ్చట్లు

'ప్రేమ ఎలా మొదలైనా.. దాని స్వభావం ఎలా ఉన్నా.. వదులుకోవడం మాత్రం కష్టం. అది ఎంత అందంగా మొదలవుతుందో.. అంత భయంకరం ముగుస్తుంది. అదొక పోరాటం' అంటున్నారు నటలోకనాయకుడు కమల్‌హాసన్. ఆయన కుమార్తె శ్రుతిహాసన్ 'ఇనిమేల్' పేరుతో స్పెషల్ సాంగ్‌స్‌ని విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 'ప్రేమ వారసత్వం' పేరుతో మరో పాటను శ్రుతి విడుదల చేయనున్నది. ఈ పాటకు కమల్‌హాసన్ సాహిత్యం అందించడం విశేషం. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో ఈ పాట సాగుతుంది. ఈ సందర్భంగా ఈ తండ్రీకూతుళ్లు ఓ వీడియో విడుదల చేశారు. ఆ వీడియోలో కమల్, శ్రుతిల మాటలు ఇలా సాగాయి. 'సంప్రదాయాలు, సామాజిక పరిస్థితులు నచ్చకపోతే వదిలేశాను. ప్రేమను మాత్రం వదులుకోలేకపోయాను' అని కమల్ అంటే.. 'మానాన్న నన్ను అందరిలా పెంచలేదు. ఆయన ఎమోషన్స్‌ని బయటకు కనిపించనివ్వరు. చిన్న పిల్లలు తండ్రులతో ఉండే రీల్స్ నాకాయన పంపినప్పుడు నన్ను మిస్ అవుతున్నారని నాకు అర్థమవుతుంది. నేను ఎప్పటికీ నాన్న కూచినే' అని శ్రుతి చెప్పింది. ప్రస్తుతం ఈ వీడియో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నది.



# దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ లో మా ఊరి పొలిమేర2

శ్రీకృష్ణ క్రియేషన్స్ బేనర్ పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా డా.అనిల్ విశ్వనాథ్ దర్శకత్వంలో రూపొందిన మా ఊరి పొలిమేర2 చిత్రం గత ఏడాది నవంబర్ 3న విడుదలై సక్సెస్ టాక్ తెచ్చుకుంది. సత్యం రాజేష్, డా. కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకేందు మౌళి, అక్షత, బాలాదిత్య, సాహితి దాసరి, రవి వర్మ, చిత్రం శ్రీను ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం ఘన విజయం అందుకోవడంతోపాటు మంచి కలెక్షన్లు కూడా రాబట్టుకుంది. తాజాగా ఈ చిత్రానికి మరో అరుదైన ఘనత దక్కింది. ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రెస్టేజియస్ గా భావించే 'దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్' లో ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తున్నట్టు నిర్వాహకులు తెలియజేశారు. దీనికి సంబంధించిన పోస్ట్ ను దర్శకుడు అనిల్ విశ్వనాథ్ సోషల్ మీడియాలో షేర్ చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అరుదైన ఘనత సాధించడం చాలా సంతోషంగా ఉందని నిర్మాత గౌరీ కృష్ణ చెప్పారు. ఏప్రిల్ 30న న్యూ ఢిల్లీలో జరగనున్న ప్రతిష్టాత్మకమైన 14వ దాదా సాహెబ్ ఫాల్కె ఫిలిమ్స్ ఫెస్టివల్ లో ఈ చిత్రాన్ని ఎంపిక చేయడం పట్ల మూవీ టీం తో పాటు సినీ ప్రేమికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చేతబడి ,మర్డర్ మిస్టరీల చుట్టూ తిరిగే ఈ మూవీకి ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది. ప్రస్తుతం ఓటీటీలోను ఈ చిత్రానికి మంచి స్పందన లభిస్తోంది. ఈ సినిమాకి మూడో భాగం కూడా త్వరలోనే తెరకెక్కనుంది.






# బాక్ చాలా మంచి ఎంటర్ టైనర్ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది

## నిర్మాత ఖుష్బు సుందర్

అత్యంత విజయవంతమైన హార్రర్ కామెడీ సిరీస్ 'అరణ్మనై' నుంచి సుందర్ సి, తమన్నా భాటియా, రాశీ ఖన్నా నటించిన 'అరణ్మనై 4' మే 3న థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది. తెలుగులో బాక్ అనే టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రానికి సుందర్ సి దర్శకత్వం వహించారు. ఖుష్బు సుందర్, ACS అరుణ్ కుమార్‌లు Avni Cinemax P Ltd పతాకంపై నిర్మించారు. గ్రాండ్ గా జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్ లో మేకర్స్ బాక్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. నలుగురు సంతోషంగా జీవించే కుటుంబంలో దురదృష్టవశాత్తు అనుమానాస్పద పరిస్థితుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయిన ఘటనతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. భార్య(తమన్నా) తో గొడవపడి భర్త అడవికి వెళ్లి చనిపోయాడని విచారణలో ఆరోపణలు వస్తాయి. తర్వాత ఆమె ఉరి వేసుకుంది. సుందర్ న్యాయవాది, తమన్నా సోదరుడు. తన సోదరి ఆత్మహత్య చేసుకుంటుందని నమ్మడానికి నిరాకరిస్తాడు. న్యాయవాదిగా సుందర్ సి పోలీసులకు వ్యతిరేకంగా నిలుస్తాడు. ట్రైలర్‌లో హాంటెడ్ హౌస్‌లో నివసించే రాశితో సహా ఇతర పాత్రలను కూడా చూపించారు. బాక్ అనే దెయ్యం ఆత్మ శక్తులను ఎలా నియంత్రించాలో ఇంట్లో కొందరు చర్చించుకుంటారు. గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరోయిన్ రాశి ఖన్నా మాట్లాడుతూ.. డైరెక్టర్ సుందర్ సి గారు ఈ సినిమాకి బ్యాక్ బోన్. ఆయన చాలా క్లియర్ విజన్ తో సినిమా చేశారు. నాకు హారర్ సినిమాలు చాలా ఇష్టం. కానీ అవి తీయడం ఎంత కష్టమో 'అరణ్మనై' 3 సమయంలో అర్థమైయింది. చాలా అద్భుతమైన టెక్నికల్ టీంతో ఈ సినిమా చేశాం. మ్యూజిక్ వండర్ ఫుల్ గా వుంటుంది. ఈసారి 'బాక్' కి గ్లామర్ పెరిగింది. తమన్నా ఇప్పటివరకూ చేయని ఓ కొత్త పాత్రలో ఇందులో కనిపించబోతున్నారు. ఇప్పటికే పాట వైరల్ అవుతుంది. సుందర్ గారికి ఆడియన్స్ పల్స్ తెలుసు. ఇందులో హారర్ గ్లామర్ థ్రిల్ కామెడీ అన్నీ వున్నాయి. కోవై సరళ గారితో వర్క్ చేయడం మంచి ఎక్స్ పీరోయన్స్. ఆమె నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఖుష్బు గారు సుందర్ గారికి బ్యాక్ బోన్. ఆమె ఎప్పుడూ నవ్వుతూనే వుంటారు. సుందర్ గారు మహిళా పాత్రలని చాలా అద్భుతంగా తీర్చిదిద్దుతారు. ఈ సినిమాలో భాగం కావడం ఆనందంగా వుంది. బాక్ మే 3న వస్తోంది. ఇది పర్ఫెక్ట్ సమ్మర్ ట్రీట్. ఫ్యామిలీతో కలసి చూడాలి. ఫ్యామిలీ ఆడియన్స్, పిల్లలు ఎంజాయ్ చేసే సినిమా ఇది. తెలుగులో విడుదల చేస్తున్న సురేష్ ప్రొడక్షన్ కి ధన్యవాదాలు' తెలిపారు. హీరోయిన్ తమన్నా భాటియా మాట్లాడుతూ.. 'బాక్' చాలా కొత్త అనుభూతిని ఇచ్చే చిత్రం. సుందర్ సి గారు ఎంత మంచి డైరెక్టరో చెప్పడానికి ట్రైలర్ ఒక ఉదాహరణ. విమన్ పవర్ ని సెలబ్రేట్ చేసే డైరెక్టర్ సుందర్ గారు. ఈ వేడుకలో ఆయన తరపునుంచి ఖుష్బు గారు వుండటం చాలా ఆనందంగా వుంది. రాశిని బెంగాల్ టైగర్ నుంచి చూస్తున్నాను. తను చాలా జెన్యూన్ పర్సన్. ఈ సినిమా అయ్యయో ప్రమోషనల్ సాంగ్ ని చేసినప్పుడు ఇద్దరం కలసి చాలా ఎంజాయ్ చేశాం. హిప్హాప్ తమిళా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. కిచ్చ ఇచ్చిన విజువల్స్ రిచ్ గా వుంటాయి. చాలా ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా చేశాం. సుందర్ గారి విజన్ ని అర్థం చేసుకొని మీ అందరికీ మంచి సినిమా ఇవ్వలానే లక్ష్యంతో పని చేశాం. తప్పకుండా ఈ సినిమాని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు. కోవై సరళ గారిని తెలుగు మ సినిమాల్లో ఇంకా చూడాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో పని చేసిన అందరికీ ధన్యవాదాలు. సురేష్ ప్రొడక్షన్ కి, జాన్వీ గారికి ధన్యవాదాలు. మే3న తప్పకుండా సినిమాని ఫ్యామిలీతో పాటు చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు' అన్నారు. నిర్మాత ఖుష్బు సుందర్ మాట్లాడుతూ... బాక్ సినిమాని తెలుగు రాష్ట్రాలలో విడుదల చేస్తున్న సురేష్ గారికి, నారంగ్ గారికి ధన్యవాదాలు. సురేష్ ప్రొడక్షన్ కి నా స్పెషల్ థాంక్స్. నా సౌత్ జర్నీ సురేష్ ప్రొడక్షన్ నుంచే మొదలైయింది. బాక్ కంప్లీట్ ఎంటర్ టైనర్. ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని కూడా చెప్పాలి. 'అరణ్మనై' సిరిస్ లో వచ్చే సినిమా చూడటానికి చిన్న పిల్లలని పట్టుకొని మహిళలూ థియేటర్స్ రావడం జరుగుతుంది. ఫ్యామిలీ ఆడియన్స్ ని థియేటర్స్ కి తీసుకొచ్చే సినిమాల్లో బాక్ మరో అడుగుముందుకు వేస్తోంది. మరో సూపర్ డూపర్ హిట్ ఇస్తున్న మా దర్శకుడు సుందర్ గారికి థాంక్స్. కోవై సరళ గారు మా సంస్థలో ఎన్నో చిత్రాలు చేశారు. చాలా సపోర్టివ్ గా వుంటారు. రాశి, తమన్నా చాలా కంఫర్ట్ బుల్ యాక్టర్స్. దర్శకుడు చెప్పింది అర్థం చేసుకొని చేస్తారు. వెన్నెల కిషోర్, శ్రీనివాస్ రెడ్డి.. బాక్ చాలా మంచి ఎంటర్ టైనర్. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. తప్పకుండా థియేటర్స్ లో అదరగొడుతుంది' అన్నారు.

# హను-మాన్ దర్శకుడితో రణవీర్ సింగ్ భేటి



'హను-మాన్' దర్శకుడు ప్రశాంత్‌వర్మ ముంబయ్‌లో రణవీర్ సింగ్‌ని కలిశారు. ఈ కలయిక ప్రస్తుతం ముంబయ్ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. గత కొన్ని రోజులుగా రణవీర్ శక్తిమాన్ తరహా పాత్ర చేయనున్నట్టు బాలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. 'హను-మాన్' తర్వాత 'జై హనుమాన్' చేయనున్నట్టు ప్రశాంత్‌వర్మ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరూ కలవడం బాలీవుడ్ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. రణ్‌వీర్ చేయనున్న ఆ శక్తిమాన్ హనుమంతుడే అంటూ మీడియాలో కథనాలు కూడా వెలువడుతున్నాయి. మరి రణ్‌వీర్‌ని ప్రశాంత్‌వర్మ 'జై హనుమాన్' కోసం కలిశారా? లేక 'జై హనుమాన్' తర్వాత తాను చేయబోయే మరో సినిమా కోసం కలిశారా? అనేది తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.